నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 01, జనవరి 2023 16 పేజీలు





# మహిళా ఉత్పత్తిదారులకు మార్కెట్ సౌకర్యం

భువనగిరి టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త : వివిధ సెక్టార్ల కింద మహిళా ఉత్పత్తిదారులు తమ వస్తువులను విక్రయించేందుకు, వాటికి మంచి మార్కెట్ సౌకర్యం క ల్పించి చేయుతనందించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా కేంద్రాన్ని నిర్మించడం జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

2లో...

# సరికొత్త ఆశలతో.. 2023




## నూతన సంవత్సరంలోకి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శనివారం అర్ధరాత్రి వరకు ఆడిపాడి చిందులేసి సరిగ్గా 12 గంటలు అవగానే నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. విందులూ, వినోదాలతో నూతన సంవత్సరానికి స్వాగతం చెప్పారు. పాత సంవత్సరానికి బైబై అంటూ... కొత్త సంవత్సరా నికి స్వాగతం పలుకుతూ వేడుకల్లో మునిగి తేలారు. మహిళలు, యువతులు తమ ఇళ్లముందు రంగురంగుల రంగవల్లులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు తమకు వచ్చిన ముగ్గులను ఎంపిక చేసుకొని రంగులద్దారు. రెస్టారెంట్‌లు, బార్‌లు, వైన్‌షాపులు అన్ని కిక్కిరిసిపోయాయి. నడిగూడెం, ప్రభాతవార్త

- వెల్‌కం టూ 2023... గుడ్ బై టూ 2022
- వైభవంగా నూతన సంవత్సర వేడుకలు
- చిందేసిన యువత
- స్వీట్లు, కేక్‌లకు భారీ గిరాకీ

2లో..



2లో..

# పట్టా ఉంటేనే.. రైతుబంధు సాయం

- డిసెంబర్ 20లోగా పాస్‌పుస్తకం పొందిన వారే అర్హులు
- మండలంలో కొత్తగా 1602 మందికి లబ్ది
- రైతుబంధు నమోదుకు జనవరి 7 వరకు గడువు
- యాసంగిలో ఇప్పటికే 7949 మంది రైతుల ఖాతాల్లో రూ.4,15,50,261 నిధులు జమ

చిట్యాల రూరల్, ప్రభాతవార్త : ప్రస్తుతం యాసంగి సీజన్ పంట పెట్టుబడి సాయం పొందేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త రైతులకు అవకాశం ఇచ్చింది. 2022డిసెంబర్ 20 వరకు పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులకు కూడా రైతుబంధు సాయం అందించేందుకు సడలింపులు ఇచ్చింది. అయితే ఇప్పటి వరకు ఉన్న 16,367 లబ్దిదారులకు అదనంగా 1602 మంది రైతులకు ఈ పథకం వర్తించే వీలుంది.

రైతులు ఎవరైనా కొత్తగా పొందిన పాస్ పుస్తకంతో పాటు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ జీరాక్స్ కాపీతో కలిపి ధరఖాస్తు ఫారాన్ని నింపి సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారికి ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నెల 20లోగా పట్టాదార్ పాస్‌పుస్తకం పొంది ఉన్నవారు మాత్రమే ధరఖాస్తుకు అర్హత ఉంటుంది.

# అద్దె భవనాల్లో గ్రామపంచాయతీలు

## అవస్థల పాలవుతున్న ప్రజాప్రతినిధులు

గుండాల, డిసెంబర్ 31 ప్రభాతవార్త : మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని పల్లెప్రజానికానికి మెరుగైన పరిపాలన అంధించాలని ఆవాస గ్రామాలను ప్రత్యేక గ్రామ పంచాయతీయులుగా ప్రభుత్వం గుర్తించింది. సదరు ఆవాస గ్రామ పంచాయతీలకు నూతన పాలకవర్గాలు ఏర్పాడి నాలుగేళ్లు గడిచిపోతున్నా నేటికీ అనేక నూతన గ్రామ పంచాయతీలు అరకొర సౌకర్యాలు కలిగిన అద్దె భవనాల్లో విధులు



2లో...

కొనసాగిస్తున్నారు. ఫలితంగా పాలకవర్గాల సభ్యులు సమావేశాలు నిర్వహించడానికి అష్టకష్టాల పాలవుతున్నారు. కనీసం కూర్చోవడానికి కుర్చీలు వేసుకోలేని అద్దె భవనాల్లో గ్రామ పంచాయతీలు

# నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం



- మున్సిపాల్టీలో యథేచ్ఛగా పాలధిన్ కవర్ల వాడకం
- బహిరంగంగానే విక్రయాలు
- జాడ లేని ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలు
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం
- తూతూ మంత్రంగా తనిఖీలు

తిరుమలగిరి ప్రభాతవార్త

ప్లాస్టిక్ నిషేధంపై హడావుడి చేసిన అధికారులు వాటి వాడకం విచ్చలవిడిగా సాగుతున్నా తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. పర్యావరణం అత్యంత ప్రమాదకరంగా మారినా ప్లాస్టిక్ వస్తువుల

2లో..

## పట్టా ఉంటేనే రైతుబంధు సాయం

### (మొదటి పేజీ తరువాయి..)

ఏఈవోలను సంప్రదించాలి...

గత సీజన్‌లో రైతుబంధు సాయం అందిన వారు గానీ, వివిధ కారణాలతో అందని వారు మళ్లీ ధరఖాస్తు చేసుకోవద్దని ప్రభుత్వం సూచించింది. గతంలో వివరాలు ఇవ్వని రైతులు(ధరఖాస్తు చేసుకోని వారు) ఏఈవోలను సంప్రదించాలని ప్రకటించింది.

**ఏటా పెరుగుతున్న లబ్ధిదారులు....**

ప్రతి ఏటా కొత్త రైతుల నుండి ధరఖాస్తులు వస్తున్నప్పటికీ లబ్ధిదారుల సంఖ్య కొంత మేర పెరుగుతుంది. వ్యవసాయ భూములు విక్రయించిన వారిని, మరణించిన వారిని తొలగించడం, విరాసత్ ద్వారా పట్టాలు మార్పిడి చేసుకున్న వారు సకాలంలో పథకంలోకి రాకపోవడతో ప్రయోజనం పొందే వారి సంఖ్యలో మార్పు వస్తుంది. కోర్టు వివాదాలు, వ్యవసాయేతర భూములుగా మారడం వంటివి కూడా ప్రభావం చూపుతున్నాయి. వేలాది ఎకరాల్లో పార్ట్ - బి కింద ఎలాంటి పట్టాలు లేకుండా ఉన్న భూములకు పంట పెట్టుబడి సాయం అందడం లేదు.

**రైతులందరికీ ప్రయోజనం...**

రైతుబంధు పథకం కింద రైతులందరికీ లబ్ధి చేకూరాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. పట్టా పాస్‌పుస్తకాలు పొందిన వారందరికీ సాయం ఇవ్వాలని నిర్ణయించింది. గత సీజన్‌లో ఎలాంటి భూ పరిమితి విధించకుండా ఎకరానికి రూ. 5 వేల చొప్పున సాయం అందించినట్లే ఈ సారీ అందరికీ నిధులందించాలని ప్రభుత్వం భావిస్తుంది. మొదటి రోజు ఎకరం వరకు భూమిని కలిగిన వారికి నిధులను విడుదల చేసి ఆరోహణ క్రమంలో భూవిస్తీర్ణాన్ని ఒక్కో ఎకరం పెంచుతూ నిధులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు.

**ఇప్పటి వరకు ఖాతాల్లో జమ చేసిన నిధులు...**

మండల వ్యాప్తంగా యాసంగి పంటకు పెట్టుబడి సాయం కింద 17969 మంది రైతులకు గాను సుమారు 7949 మందికి రూ. 4,15,50,261 వారి ఖాతాల్లో జమయ్యాయి, ఇంకా 10020 మంది రైతులకు విడతల వారీగా ఖాతాల్లో జమ చేయనున్నారు.

గత వానాకాలంలో 16367 మంది రైతులకు రూ. 22,76,31,303 కోట్లు ఖాతాల్లో జమ చేయగా గతంలో ధరఖాస్తు చేసుకోకుండా వివరాలు ఇవ్వని 953 మంది రైతులకు నగదు జమ కాలేదు. ఈ సీజన్‌లో రైతుల సంఖ్య పెరగడంతో నగదు కూడా పెరగనుంది.

**2023, జనవరి 7 వరకు ధరఖాస్తు చేసుకోవాలి: పగిడిమర్రి గిరిబాబు, మండల వ్యవసాయాధికారి, చిట్యాల**

ఈ నెల 20లోగా కొత్తగా పాస్ పుస్తకం పొందిన రైతులు 2023, జనవరి 7 వరకు ధరఖాస్తు చేసుకోవాలి. గతంలో లబ్ధి పొందిన వారు తిరిగి పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదు. వారి పరిధిలో ఏఈవోలను సంప్రదించాలి. వారు ఇచ్చిన వివరాలను ఆన్‌లైన్ చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తాం. ఈసారి కూడా అందరికీ విడతల వారీగా ప్రయోజనం అందేలా చూస్తాం.

## నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

### (మొదటి పేజీ తరువాయి..)

వాడకాన్ని నియంత్రించేందుకు జూలై 1న కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినా క్షేత్రస్థాయిలో మాత్రం అమలు నామమాత్రంగానే ఉంటుంది. ప్లాస్టిక్ నియంత్రణకు మున్సిపాల్టీలలో ప్రత్యే కంగా టాస్క్‌ఫోర్స్ కమిటీలు వేసినా వాటి పనితీరు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. దీంతో ప్లాస్టిక్ నిషేధం అమలు ప్రచా రం ఆర్భాటంగానే మిగిలిందనే విమర్శలు జనం నుండి వెల్లువెత్తుతు న్నాయి. దీంతోపాటు ప్రభుత్వ లక్ష్యం కూడా నీరు గారుతుంది.

**మొదటికొచ్చిన సమస్య..**

120 మైక్రాన్‌లలోపు ప్లాస్టిక్ వస్తువుల వాడకంపై పూర్తిస్థాయిలో నిషేధం ఉన్నా సూర్యపేట జిల్లావ్యాప్తంగా 5 మున్సిపాల్టీలలో ఎక్కడ సరిగ్గా అమ లు కావడం లేదు. వాటి తయారీవాడటానికి వీలు లేకుండా ప్రభుత్వాలు ఆదే శాలు జారీ చేసినా అధికారులు మాత్రం చూసీచూడట్లుగా వ్యవహ రిస్తుండటంతో వినియోగం యదావిధిగాసాగుతుంది. మొదట్లో ప్లాస్టిక్ నిషేధంపై విస్తృత అవగాహన కల్పిచండంతోపాటు షాపులలో వరుస దాడులు, జరిమానా లతో దుకాణాలలో వినియోగం పూర్తిగా తగ్గింది. తనిఖీలు మర్చిపోవడంతో ఇపుడు సమస్య మళ్లీమొదటికొచ్చింది. ఏ షాపుల్లో చూసినా ప్లాస్టిక్ కవర్ల వినియోగం మొదటిలాగానే తయారైంది.

**కరోనా వల్లన దెబ్బ...**

2019కి ముందు ప్లాస్టిక్ వినియోగంపై అధికారులు ఉక్కుపాదం మోపారు. కిరాణం, మెడికల్, బట్టలదుకాణాలు, స్వీట్‌షాప్‌లు, కూరగా యల మార్కెట్‌లు, హోటళ్లలో 120 మైక్రాన్‌లలోపు ప్లాస్టిక్ సంచులు దాడులు చేసి సీజ్ చే యడంతోపాటు జరిమానాలు విధించారు. దీంతో వినియోగదారులు సంచులు, టిఫిన్ డబ్బాలుతీసుకెళ్లడం అలవాటు చేసుకు న్నారు. కోవిడ్ అనంతరం పరిణామాలతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది. ప్లాస్టిక్ వస్తువుల వాడకం పెరిగి వివాహాది శుభ కారా ్యలయాల్లో ప్లాస్టిక్ బిందెలు, చెంచాలు, ప్లేట్ల వాడకం నిరాటంకంగా మారింది.

**నామమాత్రంగా తనిఖీ...**

మున్సిపాల్టీలలో ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించేందుకు మున్సిపల్ కమీషనర్లతో పాటు శానిటేషన్ పర్యవేక్షకులు, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, పోలీస్ సిబ్బంది కలిసి టాస్క్‌ఫోర్స్ కమిటీలు వేశారు. ఇవి తనిఖీలు నిర్వహించడమే గాక ఎప్పటికప్పుడు ప్లాస్టిక్‌పై అవగాహన కల్పిం చవలసి ఉంది. అదేగాక దాడులు జరిపి జరిమానా లు కూడా విధించవలసి ఉంటుంది. కానీ కొన్ని మున్సిపాల్టీలలో కమిటిలు నామమాత్రంగా పని చేస్తుండగా మరి కొన్ని మున్సిపాల్టీలలో పని చేయడ ం లేదు.

**చర్యలు తీసుకుంటాం.. మున్సిపాల్టీ కమీషనర్ దండు శ్రీను**

మున్సిపాల్టీ పరిధిలో ప్లాస్టిక్ నిషేధంపై ఇప్పటికే చాలాసార్లు సమావేశాలు నిర్వహించాం. ప్రజలకు, వా ్యపారస్థు లకు అవగాహన కల్పిస్తున్నాం. ప్లాస్టిక్ వినియోగిస్తున్న వారిపై జరిమానాలు విధిస్తున్నాం. ప్రతి ఒక్కరు ప్లాస్టిక్‌ను వినియోగించకుండా మున్సిపాల్టీ సిబ్బంది కళాకారులతో అవగాహన కల్పిస్తూ చైతన్యపరుస్తున్నాం.

## సరికొత్త ఆశలతో..

### (మొదటి పేజీ తరువాయి..)

పూల దుకాణాలు, బేకరీ షాపులు, కూల్‌డ్రింక్ షాపులు అన్ని ప్రత్యేక ఆఫర్లు ప్రకటించడంతో కొనుగోళ్లు భారీగా పెరిగాయి. కేక్‌లు, బిర్యానీ పాయింట్ల వద్ద జనం క్యూ కట్టారు. పండుగ స్పెషల్ ఆఫీసర్లు ప్రకటించడంతో ఎవరికి వారు కొనుగోలు చేసుకొని వెళ్లారు. బిర్యాని రూ.120కే వస్తుండటంతో ఎగబడి మరీ జనం కొనుగోలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంత బిజీగా ఉన్నా కానీ రాత్రి వేళలో మాత్రం కాలనీ వారు, అపార్ట్‌మెంట్‌లలో ఉండే వారు, కుటుంబ సభ్యులు, బందుమిత్రులు ఇలా అందరూ ఒకచోట చేరి డీజే పాటలకు స్టెప్పులేశారు.

**- చరిత్ర ఏం చెప్తుందంటే...**

క్రీస్తు పూర్వం 45వ సంవత్సరంలో జూలియస్ సీజర్ జూలియన్‌క్యాలెండర్‌ను ప్రవేశపెట్టారు. ఈ క్యాలెండర్ సూర్యుని చుట్టూ భూమి తిరగడానికి పట్టే సమయం ఆధారంగా దీన్ని రూపొందించాడు. క్యాలెండర్‌ను ప్రవేశపెట్టేటప్పుడు సంవత్సరానికి మొదలు పెట్టే రోజును సీజర్ ఎంచుకోవాల్సి వచ్చింది. రోమన్లకు జనవరి ఎలా ప్రముఖమైంది. ఈ దేవత జనస్ పేరిట ఏర్పడిన నెల అది. రోమన్లు ఆరాధించే జనస్‌కు రెండు తలలు. ప్రారంభ దేవత అని కూడా అంటారు. అందుకే రోమన్లు జనవరి నెలను ఎంచుకున్నారు. అయితే 5వ శతాబ్దంలో రోమన్ల సామ్రాజ్యం పతనమై ఆ స్థానంలో క్రైస్తవం అధికారం చెలాయించింది. అప్పట్లో జనవరి 1వ తేదీ అన్యమత సంప్రదాయంగా చేసేవాళ్లు. చాలా క్రైస్తవ దేశాలు కొత్త సంవత్సరాది మార్చి 25వ తేదీ కావాలని కోరుకున్నాయి. కానీ పోప్ 13వ గ్రెగ్రోరీ 16వ శతాబ్దంలో గ్రెగోరియన్ క్యాలెండర్‌ను ప్రవేశపెట్టారు. క్రైస్తవ దేశాల్లో కూడా కొత్త సంవత్సర దినోత్సవాన్ని జనవరి 1వతేదీగా పునరుద్దరించారు. అయితే క్యాథలిక్ చర్చిలతో సంబంధం లేని ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన ఇంగ్లండ్ మాత్రం 1752వ సంవత్సరం వరకు కొత్త సంవత్సర దినోత్సవాన్ని మార్చి 25నే జరుపుకుంటూ వచ్చింది. అయితే 1752లో దేశ పార్లమెంట్ ఒక చట్టం తీసుకొచ్చింది. యూరప్‌తో పాటుగా ఇంగ్లండ్ కూడా కొత్త సంవత్సరాన్ని జనవరి 1వ తేదీన జరుపుకున్నట్లు చేసింది. ప్రస్తుతం చాలా దేశాలు గ్రెగోరియన్ క్యాలెండర్‌నే ఉపయోగిస్తున్నాయి. అందుకే ప్రతీ ఏటా డిసెంబర్ 31వ తేదీన రాత్రి నుంచి ఈ సంబురాలు మొదలు అవుతాయి. ఆ రోజున స్నేహితులు, బందువులు అందరూ కలుసుకొని విందు వినోదాలు ఆటపాటలతో కాలం గడుపుతారు. రాత్రి 12 గంటలకు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుంటారు.

## మహిళా ఉత్పత్తిదారులకు మార్కెట్ సౌకర్యం

### (మొదటి పేజీ తరువాయి..)

తెలిపారు. శనివారం ఆమె కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న కేంద్రాన్ని పరిశీలించారు. వివిధ సెక్టార్ల కింద మహిళా ఉత ్పత్తిదారులు తాము పండిస్తున్న ఉత్పత్తులు, తయారు చేసే వస్తువులను నేరుగా అముకునేందుకు, వాటికి మార్కెట్ సౌకర్యం కల్పించి చేయుతనందించేందుకు ఈ కేంద్రం ఒక ప్లాట్‌పామ్‌గా ఉపయోగడపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సిహెచ్ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపెందర్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ డిఈ గిరిధర్, కాంట్రాక్టర్ జంగయ్య ఉన్నారు.

## అద్దె భవనాల్లో కొనసాగుతున్న గ్రామపంచాయతీలు

### (మొదటి పేజీ తరువాయి..)

కొనసాగుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 84 నూతన గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందులో ఇటీవల నూతనంగా ఎన్నికైన కొన్ని గ్రామ పంచాయతీలకు నూతన భవనాల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఫలితంగా అవి నిర్మాణం పూర్తయ్యే దశలో ఉన్నాయి. కాగా అనేక ఆవాస గ్రామ పంచాయతీలుగా ఎన్నికై గ్రామ పంచాయతీలు ప్రభుత్వ పాటశాలలలో, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో, అరకొర సౌకర్యాలు కలిగిన అద్దె భవనాల్లో గ్రామ పంచాయతీలు నాలుగేళ్లుగా పరిపాలన కొసాగిస్తునా ్న నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరికి నోచుకోవడంలేదు. గుండాల మండలంలోని బుర్జుబావి గ్రామ పంచాయతీకి పక్కా పంచాయతీ భవనం లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లోనే గ్రామ పంచాయతీ పరిపాలన వ్యవస్థ నిర్వహిస్తున్నారు. అలాగే ఇదే మండలంలోని పాచిల్ల గ్రామ పంచాయతీ అరకొర సౌకర్యాలు కలిగిన అద్దె భవనంలో గ్రామ పంచాయతీ పరిపాలన కొనసాగిస్తున్నారు. వాస్తవంగా ప్రభుత్వం ఎస్సి, ఎస్టి రిజర్వేషన్‌లుగా గుర్తించబడ్డ ప్రతీ గ్రామ పంచాయతీకీ పక్కా గ్రామ పంచాయతీ భవనాలను నిర్మించాలని ప్రభుత్వం నుండి స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయి. అయినా నేటికీ నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పడ్డ గ్రామాలకు గ్రామపంచాయతీ భవనాలు లేకపోవడంతో అద్దెభవనంలో విధులు నిర్వహిస్తున్న పరిస్థితి దాపురించింది. ఇప్పటికైన నూతన సంవత్సరంలోనైనా నూతన గ్రామ పంచాయతీలకు పక్కా భవనాల నిర్మాణాలకు ప్రభుత్వం ఏ మేరకు నిధులు మంజూరు చేసి పాలకవర్గ సమస్యలు ఎలా తీర్చుతారో వేచిచూడాల్సిందే.

## ముక్కోటి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*

ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ అనుదీప్ అన్నారు. ముక్కోటి ఉత్సవాలపై శనివారం అధికారలుతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. భక్తులు మన్ననలు పొందేలా ఏర్పాట్లు ఉండాలని, అధికారులు సమనర్వయంతో పని చేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు. విధులు నిర్వహించే అధికారులు వారికి కేటాయించిన స్థానాల్లో ఉండాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తులు గోదావరిలోకి దిగకుండా ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని, బారికేడింగ్ దాటి రాకుండా పటిష్ట బందోబస్తు రక్షణ చర్యలు చేపట్టాలని, తప్పిపోయిన భక్తులు సమాచారిన్న ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన 08743-232444 కాల్ సెంటర్‌కు వివరాలు అంజదేయాలని చెప్పారు. పారిశుధ్య పనుల నిర్వహణకు 400 మంది ప్రత్యేక సిబ్బందిని నియమించి శానిటేషన్ మెటీరియల్ సిద్దంగా ఉంచామని అన్నారు. అదనపు పారిశుధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని, ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు నిర్వహించాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈవో శివాజీ, విద్యుత్‌శాఖ ఎస్ఈ రమేష్, డీపీవో రమాకాంత్, వైద్యాధికారి శిరీష, మత్స్యశాఖ అధికారి వీరన్న, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, ఆర్డీవోలు రత్నకల్యాణి, స్వర్ణలత పాల్గొన్నారు.

## కొత్త ఆశయాలతో స్వాగతం పలుకుదాం

**- లోక్‌సభా పక్ష నేత, ఎంపీ నామా నాగేశ్వరరావు**

*కొత్తగూడెం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*

పాత ఏడాదికి గుడ్‌బై చెప్పి కొత్త సంవత్సరానికి ఉప్పొంగిన ఉత్తేజం, ఉత్సాహంతో స్వాగతం పలుకుతూ ఇంటిల్లిపాది ఆనందం, సంతోషంతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు యావత్ తెలంగాణ ప్రజానీకానికి ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు శనివారం ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్ష తెలిపారు. గతానికి స్వస్తి పలికి, కొత్త ఏడాదికి స్వాగతం పలుకుదామని, ప్రతీ ఒక్క కుటుంబం నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, ఆర్దిక పుష్టితో జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులంతా ఆహ్లాదకరంగా సంతోషంగా ప్రశాంత వాతావరణంలో కొత్త సంవత్సర వేడుకలను ప్రేమ పూర్వకంగా జరుపుకోవాలని నామా పేర్కొన్నారు. కొత్త సంవత్సరం వేళ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాల జాతర కొనసాగిస్తూ కొత్త సంవత్సరం నిరుద్యోగ యువతకు తీపి కబురందించారన్నారు. గ్రూప్ 1,2,3,4 నోటిఫికేషన్ల ద్వారా వేలాది పోస్టుల నింపారని, ఇప్పటి వరకు టీఎస్‌పీఎస్సీ ద్వారా 17,457 ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. కేసీఆర్ మార్గనిర్దేశంతో రాష్ట్ర మెడికల్ బోర్డు తాజాగా, 5402 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు.

## పురపాలక సంఘం ఆలేరు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### వస్పరి శంకరయ్య చైర్మన్

ఆలేరుటౌన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:



పురపాలక సంఘం ఆలేరు పట్టణ ప్రజలకు, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శనివారం చైర్మన్ కార్యాలయం విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సర వేడుకలు మంచి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు ఆలేరు పట్టణ ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## బైరు నరేష్‌పై పిడియాక్ట్ నమోదు చేయాలి

మోతె, డిసెంబర్ 31, ప్రభాతవార్త:



హిందూ దేవుళ్లను కించపరిచిన నాస్తిక హేతువాద నాయకుడు బైరి నరేష్‌ను పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని మండల కేంద్రంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి మోతె మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ వెళ్లారు. అనంతరం వారు మాట్లాడుతూ కొడంగల్ లోని కోసి ప్రాంతంలో అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండించారు. కనీస జ్ఞానం లేకుండా హిందువుల దేవుళ్లను కించపరచడం ఏంటని ప్రశ్నించారు. అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నరేష్‌ను తక్షణమే అరెస్టు చేసి పీడీయాక్ నమోదు చేయాలని కోరుతూ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి తెలంగాణ రాష్ట్ర సహాయ కోశాదికారి నాయిని వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు కుంట నారాయణరెడ్డి, మోతె మండల అధ్యక్షులు అప్పల లక్ష్మయ్య, గుండ్లపల్లి నాగేశ్వరరావు, బొడ్డు రవి కళింగరెడ్డి, కంకణాల శ్రీను, చారి పురుషోతం, భూక్యరామ, నార్ల లింగస్వామి, మాల్సూర్, కోల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షులుగా కత్తు రాజు

తుంగతుర్తి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:



తుంగతుర్తి నియోజకవర్గ విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షులుగా మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన కొత్త రోజు పాండురంగా చారి ఏకగ్రీవంగా ఎన్నికయారు. తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శులు వేములవాడ మదన్మోహన్ చారి, చొల్లేటి కృష్ణమాచారి ఆదేశాల మేరకు తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షునిగా బ్రహమశ్రీ కత్తు రోజు పాండురంగ చారిని, జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, పోతుగంటి వీరాచారి, ప్రధాన కార్యదర్శి అద్దోజు శ్రీనివాస్‌చారి, బ్రహ్మణ విశ్వకర్మ సంఘం జిల్లా కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. నియోకవర్గ అధ్యక్షులుగా ఎనుకున్నందుకు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు పనులను పరిశీలించిన చైర్మన్

భువనగిరి టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త :

భువనగిరి పట్టణంలో చెరువు కట్ట నుండి చేపట్టిన బిటి రోడ్డు పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు.

## ముందస్తుగా యూత్ కాంగ్రెస్ నాయకుల అరెస్టులు

తుంగతుర్తి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్‌లో జరుగుతున్న అవకతవకలకు నిరసనగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనరెడ్డి పిలుపు మేరకు ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా మండల యువజన కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా శనివారం అరెస్టు చేసి పోలీసులు వారిని పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పక్షాన పోరాడితే రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో అరెస్టు చేయించడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి విలువలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండరాజు, వీరబోయిన గంగరాజు, ఎస్‌కె సయ్యద్, వీరబోయిన రంగన్న, ఉప్పుల రాంబాబు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిటీఎఫ్ సెమినార్‌ను జయపద్రం చేయండి

నూతనకల్, డిసెంబర్ 31,ప్రభాతవార్త:



డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జనవరి 3న సాయంత్రం 6గంటలకు జెడ్‌పీహెచన సూర్యాపేటలో జరుగు జిల్లా స్థాయి సెమినార్‌ను విజయవంతం చేయాలని డీటీఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రేపాక ఇంగయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సెమినార్‌కు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రధాన వక్తగా ప్రొఫెసర సూరేపల్లి సూజత, శాతవాహన యూనివర్సిటీ, డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. సోమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎస్. బాస్కర్ హాజరవుతున్నారు అని తెలిపారు.

## ముందస్తుగా యూత్ కాంగ్రెస్ నాయకుల అరెస్టు

అర్వపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్‌లో జరుగుతున్న అవకతవకలకు నిరసనగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనరెడ్డి పిలుపుమేరకు ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా జాజిరెడ్డిగూడెం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శిగనసీర్‌గౌడ్ పలువురి నాయకులను ముందస్తు అరెస్టు చేసి అర్వపల్లి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు నోముల నరేష్‌యాదవ్, నాయకులు మాదగాని విక్రమ్, నిమ్మల కుమార్, ప్రవీణ్ కామగాని మధు, బూడిది అశోక్, శీగ జగదీస్, నర్సింగ్ మహేస్, పోలబోయిన అజయ్, రేగటి సాయి, బోయపల్లి మహేష్, తోట మహేష్, బాషబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరికలు

మద్దిరాల, డిసెంబర్ 31, ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై మండల పరిదిలోని మద్దిరాల గోరంట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నల్గొండ పట్టణంలోని స్థానిక శాసనసభ్యులు గాదరి కషోర్‌కుమార్ నివాసంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గాదరి కిషోర్‌కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### ..... గ్రామ సర్పంచ్ ఫకీర్

అడవిదేవులపల్లి,31డిసెంబర్,ప్రభాతవార్త:



నేడు నూతన సంవత్సరం సందర్భంగా అడవి దేవులపల్లి మండల ప్రజలకు, జీలకరకకుంట తండా గ్రామ ప్రజలకు, మిత్రులకు , బిఆర్ఎస్ పార్టీ నాయకులకు , కార్యకర్తలకు జీలకరకుంట తండా గ్రామ సర్పంచ్ కుర్ర ఫకీర్ నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు తీసుకురావాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ప్రతి ఇంట ఆనందం , శాంతి, సుఖసంతోషాలు వెల్లి విరియాలని ఆకాంక్షించారు.

## పోలీస్ శాఖ తరుపున మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### ......ఎస్ఐ యాదయ్య

చందంపేట31డిసెంబర్,ప్రభాతవార్త:



నూతన సంవత్సరం సందర్భంగా మండలంలో ఎటువంటి ర్యాలీలు, డిజెలకు అనుమతి లేదని చందంపేట ఎస్ఐ యాదయ్య తెలిపారు. బహిరంగ ప్రదేశాలలోమద్యం సేవించడం, సౌండ్ బాక్సులతో నృత్యాలు చేసినా ,ఇతరులకు ఇబ్బందులు కలిగించినా చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. మద్యం సేవించి రోడ్లపై వాహనాలతో రావద్దని, 31రాత్రి 9గంటల నుండి డ్రంక్అండ్ డ్రైవ్ , స్పెషల్ డ్రైవ్ కేసులు ఉంటాయని, మద్యం మత్తులో ఎవరైనా వాహనాలు నడిపితే వారికి చలనా విధించడంతో పాటువాహనాన్ని సీజ్‌చేసి లైసెన్స్ రద్దు చేయబడుతుందని హెచరించారు. తగినజాగ్రత్తలు పాటిస్తూ ఆనందంగా ప్రశాంతవాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఎస్ఐ కోరారు. చందంపేట మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

చిట్యాల,31డిసెంబర్, ప్రభాతవార్త:



పోలీస్ నియామకాలలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా చిట్యాల యూత్ కాంగ్రెస్ నాయకులను శనివారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయినవారిలో కాంగ్రెస్ నాయకులు కందాటి రమేష్‌రెడ్డి , ఓబిసి టౌన్ ప్రెసిడెంట్ ఎడ్ల మహాలింగం యాదవ్, జనపాల నరేష్, పబ్బు జగదీశ్‌గౌడ్, ఎండి. గౌస్ ఉన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నిడమనూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త



టిఎస్ యుటిఎఫ్ సంఘ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రమీల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నలపరాజు వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వం సత్వరమే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టి పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను వచ్చే విద్యా సంవత్సరం నాటికి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బెడదూరి సురేందర్‌రెడ్డి, యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కొమరాజు సైదులు, లింగంపల్లి అంజయ్య, ఉపేందర్, రాంబాబు, వెంకన్న, జ్యోతిబాబు, ఝాన్సీ, విజయ్, శ్రవణ్‌కుమార్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ట్రైమ్స్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు

**భువనగిరి టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త :**

భువనగిరి పట్టణంలోని ట్రైమ్స్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలు శనివారం పట్టణ శివారులో ఏకే ఫంక్షన్ ప్యాలెస్‌లో విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ట్రస్మా జిల్లా అధ్యక్షులు పి.జలందర్‌రెడ్డి మాట్లాడుతూ జూనియర్, సీనియర్ విద్యార్థుల మధ్య అవగాహన, స్నేహం పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ బాట్‌ని వెంకన్న మాట్లాడుతూ ఎంతో అనుభవజ్ఞులైన అద్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరసా ్రెండెంట్ అవినాష్ రాయ్, అద్యాపకులు ఎండి.రఫి, పి.స్వామి,



గోవింద్, గణేష్, పుట్ట కిరణ్, ప్రదీప్ చంద్ర, ఆర్‌పి శిరిష, జ్యోతి, రమ్య, నర్మద, మౌనిక, షాగంటి ఆంజనేయులు, పిట్టల అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చుల పూర్తి వివరాలు వెల్లడించాలి

**భువనగిరి టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త :**

కౌన్సిల్ సమావేశంలో ఇతర ఖర్చులకు సంబందించిన పూర్తి వివరాలను తెలియజేయాలని కోరుతూ బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ ఆద్వర్యంలో బిజెపి కౌన్సిలర్లు మున్సిపల్ కమీషనర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాయ దశరథ మాట్లాడుతూ పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశంలో సభ్యులకు అందజేసిన అక్టోబర్ 2022 మరియు నవంబర్ 2022 మాసములకు సంబంధించిన జమా ఖర్చులలో ఇతరముల క్రింద లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు చూపించారని అన్నారు. ఈ ఇతర ఖర్చులకు సంబందించిన పూర్తి వివరాలను క్లుప్తంగా అంశముల వారిగా తెలియజేయాలని కమీషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్లు నల్లమాస సుమా వెంకటేశ్వర్లు,



జనగాం కవిత నర్సింహచారి, ఊదరి లక్ష్మి సతీష్, ఉదయగిరి విజయ్‌కుమార్, బొర్ర రాఖేష్, రత్నపురం బలరామ్‌లు ఉన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :**



పోచంపల్లి మున్సిపాలిటి కౌన్సిల్ సమావేశాన్ని మున్సిసల్ ఛైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పట్టణ ప్రగతికి అవసరమైన విషయాలపై చర్చించి తీర్మాణించారు. పట్టణ ప్రగతి నిధులు రూ.20 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులు, సాదారణ నిధులు రూ.8 లక్షలతో మీడియమ్ ప్లాంటేషన్, రూ.5 లక్షలతో డివైడర్‌కు పెయింటింగ్, మార్కెట్‌ల ఏర్పాటుకు, ఆర్‌టిసి బస్టాండ్ ఏర్పాటుకు స్థల సేకరణకు తీర్మాణం చేశారు. ప్రైవేటు ఏజెన్సీల ద్వారా చెత్త సేకరించడానికి స్వచ్ఛ ఆటోలకు రూ.5 లక్షల 76 వేలు చెల్లించుటకు తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎస్.బాస్కర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ బాతిక లింగస్వామి, కౌన్సిలర్లు దారెడ్డి మంజూల, కొంగరి కృష్ణ, పెద్దల చక్రపాణి, గుండు మధు, సామల మల్లారెడ్డి, బోగ బానుమతి, మోటె రిజిత, కుడికాల అఖిల, దేవరాయ కుమార్, జెల్ది నర్సింహ, నుప్రత్ సుల్తాన, సయ్యద్ అజహార్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :**



మున్సిపల్ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ కార్మికులు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రెండు నెలలు గడిచినా కార్మికులకు వెతనాలు అందడంలేదని, తర్వాద కార్మికులు కుటుంబాలను పోషించడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. పిఆర్‌సిని అమలు చేసి వచ్చేనెల 5వ తేదిలోపు వేతనాలు చెల్లించాలని మున్సిపల్ కమీషనర్ ఎస్.బాస్కర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు మంచాల మధు, కుక్క బాలయ్య, హరికృష్ణ, గిరిబాబు, శంకర్, ముత్తమ్మ, జంగయ్య,శంకరమ్మ, బుచ్చమ్మ, బాలస్వామి, రాజు, నరేష్, శంకర్ పాల్గొన్నారు.

# బైరి నరేష్‌పై పీడియాక్ట్ పెట్టాలి


**బొమ్మలరామారం, డిసెంబర్ 31 ప్రభాతవార్త :**



అయ ్యప్పలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరీ నరేష్‌పై పీడి యాక్ట్ పెట్టాలని బొమ్మలరామారం గురుస్వాములు బేతాల శ్రీనివాసులు, సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో బైరీ నరేష్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిడియాక్ట్ పెట్టాలని ఫిర్యాదు చేశారు. అనంతరం విలెకర్లతో మాట్లాడుతూ అయ్యప్ప జోలికొస్తే ఊరుకునే ప్రసక్తిలేదని భారతదేశంలో హిందువులు 80 శాతం ఉండికూడా ఇతర మతస్తులను ఏ రోజూ దూషించలేదని ప్రతీచెట్టు, ప్రతీ జంతువులో హిందువులు దేవతలుగా చూస్తారని, ఎవరైనా హిందువుల జోలికొస్తే ఊరుకునే ప్రసక్తిలేదన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష వేసి చూస్తే నియమనిబంధనలు తెలుస్తాయని, అయ్యప్పనే దూషించిన వ్యక్తిని హెరిమేలి నుండి పంబ వరకు పాదయాత్ర చేపించి, పంబా నుండి శబరి వరకు మోకాళ్లతో నడిపిస్తే అయ్యప్ప ఎందో తెలిసొస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్వాములు రాంపల్లి బాస్కర్ గౌడ్, బండి రాజుగౌడ్, దాసరి సాయికుమార్, మునుగాల గోపిచారి, స్వాములు పాల్గొన్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణి

**గుండాల, డిసెంబర్ 31 ప్రభాతవార్త :**



మండలంలోని తుర్కలాషపురం గ్రామంలో ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై కొర్న యూసుఫ్‌కు ప్రభుత్వం నుండి మంజూరైన రూ.60 వేల చక్కులను స్థానిక నేతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మాజి మండల పార్టీ అధ్యక్షులు ఇబ ్బడి దశరథ, మార్కెట్ డైరెక్టర్ వంగూరి మల్లయ్య, నాయకులు వడపల్లి వెంకన్న, పురుగుల మత్యగిరి, వంగూరి అనీల్, కునగల్ల మొగులయ్య, కునగల్ల వెంకటయ్య, కారుపోతుల సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతిభవన్ ముట్టడికి వెళ్తున్న కాంగ్రెస్ నాయకుల అరెస్టు

**మోటకొండూర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామకాలపై జరుగుతన్న అవకతవకలకు నిరసనగా తెలంగాణ యువజన కాంగ్రెస్ చేపట్టిన ప్రగతీభవన్ ముట్టడికి తరలివెళ్తున్న యువజన కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యోగాల నియామకంలో జరుగుతున్న అవకతవకలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్టంలో ప్రజాస్వామ్యం ఖూని అయిందని, ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న ప్రభుత్వాన్ని త్వరలో గద్దెదించుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం వెంకటేశ్, భూమండ్ల బంగారి, బుగ్గ శ్రీనివాస్, వట్టిపల్లి మధు, కాంబోజు పరుశరాములు, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

# బైరి నరేష్‌పై పీడియాక్ట్ నమోదు చేయాలి

**భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :**



హిందూ దేవుళ్లను కించపర్చిన బైరీ నరేష్‌పై పీడియాక్ట్ కేసు నమోదు చేయాలని శనివారం పురపాలక కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, బజ్‌రంగ్‌దళ్ ఆద్వర్యంలో లక్ష్మినారాయణ దేవాలయం నుండి ర్యాలీ నిర్వహించి పోచంపల్లి పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బజ్‌రంగ్‌దళ్ జిల్లా సహసంయోజక్ ఇడం సాయికృష్ణ, జిల్లా గోక్ష ప్రముఖ్ బల్ల దుర్వాసులు, ఎన్నం శివకుమార్ మాట్లాడుతూ బైరీ నరేష్ హిందూ దేవుళ్లపై, హిందువులపై అనుచిత, అసభ్యకర పదజాలంతో దూషించడం పట్ల హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిక్క కృష్ణ, సురకంటి రంగారెడ్డి, తండ రమేష్, చింతల రామకృష్ణ, మహేందర్, నిఖిల్, మల్లేశ్, రజినికాంత్, సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.

# పూర్ణగిరి లక్ష్మినర్సింహస్వామి ఆలయంలో అన్నదానం

**భువనగిరి టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త :**



భువనగిరి మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో స్వయంభు శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మినర్సింహస్వామి ఆలయంలో శనివారం భువనగిరికి చెందిన బర్రె సురేష్ రాజేశ్వరి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి, భజన కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ అతికం లక్ష్మినారాయణ గౌడ్, లక్ష్మినరసింహస్వామి ఉపాసకులు బత్తిని రాములు గౌడ్, ఆలయ పూజారి పవన్‌కుమార్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# జానాకు అభివృద్ధికి కనిపించడం లేదా: ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త.

మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డికి బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి అందుతున్న సంక్షేమ పథకాలు కనిపించడం లేదా అని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ విమర్శించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చొరవతో హాలియా, నందికొండ నూతన మున్సిపాలిటీలను ఏర్పాటు చేసుకున్నామని అదే విధంగా హాలియాలో స్టేడియం, వెజ్‌నాన్‌వెజ్ మార్కెట్, డిజిటల్ లైబ్రరీ, భవనాల పనులు చుర్గ సాగుతున్నాయన్నారు. 36 సంవత్సరాలుగా పాలన కొనసాగించినా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలనే ఆలోచన రాలేదని నేడు కొనసాగుతుందన్నారు. గడిచిన 8



సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన ఏఒక్కమాటను కూడా విస్మరించకుండా ప్రతి మాటని నిలబెట్టుకున్న ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్ అని దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనటువంటి అనేక సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం ఎన్ని అర్థిక ఇబ్బందులకు గురి చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుండడం ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదని భవిష్యత్‌లో అధికారంలోకి రావాలని లక్ష్యంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎద్దేవ చేశారు. భవిష్యత్‌లో తన ఉనికికి ఎక్కువ ప్రమాదం జరుగుతోందని లేనిపోని ఆరోపణలు చేసి వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో జెడ్‌పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, ఎంపీపీ బొల్లం జయమ్మ, డీసీసీబీ డైరెక్టర్ విరిగేనేని అంజయ్య, గుంటుక వెంకట్‌రెడ్డి, జయరాంనాయక్, పిడిగం నాగయ్య, రవినాయక్, దూళిపాల రామచంద్రయ్య, కామర్ల జానయ్య, బొల్లం రవి, బషీర్, సత్యనారాయణరెడ్డి, నల్లగొండ సుధాకర్, నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, గజ్జల లింగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నాయకుల అరెస్ట్



త్రిపురారం,డిసెంబర్ 31 ప్రభాతవార్త

తెలంగాణ పోలీస్ నియామకమండలి ఎస్ఐ, కానిస్టేబుళ్ల ప్రాథమిక పరీక్ష ప్రశ్నాపత్రంలో దొర్లిన తప్పులను సవరించాలంటూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రగతిభవన్ ముట్టడికి బయలుదేరిన యువజన కాంగ్రెస్ నాయకులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిని వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. యువజన కాంగ్రెస్ నాయకులు పిబి రవి మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యోగ అభ్యర్థుల భవిష్యత్తును ప్రశ్నించే వారి గొంతునొక్కారన్నారు. అరెస్ట్ అయిన వారిలో నాయకులు అనుముల వెంకట్‌రెడ్డి, వెంకట్రాంనాయక్‌లున్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 31:

హాలియా మున్సిపాలిటీలో హాలియా పబ్లిక్ స్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులు విద్యాశాఖ మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్యేగా, కలెక్టర్‌గా, డీఈవోగా, ఎమ్‌ఈవోగా, ఎంఆర్‌వోగా కరస్పాండెంట్‌గా, డైరెక్టర్‌గా ప్రిన్సిపాల్‌గా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా, పీఈటీలుగా అనేక పదవులలో పాత్రను పోషించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యజమాన్యం అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట మోహన్‌రావు, డైరెక్టర్ తడకమళ్ల శ్రీనివాస్, నప్రిన్సిపాల్ గోపినాయర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ విజేతలకు బహుమతుల అందజేత



హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 31:

గత రెండు రోజుల నుంచి హాలియా మున్సిపాలిటీ కేంద్రంలోని హాలియా పబ్లిక్ స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్న బ్యాడ్మింటన్ డబుల్స్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు శనివారం ఎమ్‌ఈవో తరి రాము బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా పోటీల్లో గెలుపొందిన వారు మొదటి బహుమతి కాట్రాజు సైదీశ్వర్, సుగురు నారాయణ, రెండవ బహుమతి బొడ్డు పుల్లయ్య, నరందాసు ప్రసాద్‌లకు బహుమతులను అంద జేశారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందజేస్తాయని అదే విధంగా క్రీడల వల్ల స్నేహ సంబంధాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. గెలుపొందిన వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అంకిశెట్టి ప్రవీణ్, గుడిపాటి రవి, ఉదయ్, రామాంజిరెడ్డి, సతీష్, సంతోష్, సురేం దర్‌గౌడ్, మల్లారెడ్డి, లింగారెడ్డి, గట్టు వెంకటేశం, అంకిశెట్టి రమేష్, తూటిపల్లి సైదులు, బండి భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో కొండచిలువ హతం

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో గ్రంథాలయం సమీపంలో కొండచిలువ ప్రత్యక్షం కావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. శుక్రవారం రాత్రి గృహాల ముందు గృహస్తులు ముచ్చటిస్తుండగా సుమారు 8 అడుగుల కొండచిలువ ప్రత్యక్షం కావడంతో చూసిన వారు కేకలు వేయడంతో పలువురు యువకులు వచ్చి ముట్టడించి చంపివేశారు. అటవీ ప్రాంతంలో ఉండాల్సిన కొండచిలువ జనావాసాల్లో మొట్ట మొదటిసారిగా ప్రత్యక్షం కావడంతో భయాందోళనలకు గురయ్యారు. పట్టణంలో గృహాల మధ్య ఖాళీగా ఉన్న ప్రదేశంలో ఎప్పటికప్పుడు పిచ్చి మొక్కలు తొలగిస్తే ఇలాంటి విష పురుగులు రావని అభిప్రాయం వ్యక్తం

## పేద ప్రజల ఆరోగ్య భద్రతతకు భరోసా సీఎంఆర్ఎఫ్:ఎమ్మెల్యే



హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 31:

పేద ప్రజల ఆరోగ్య భద్రతతకు భరోసా సీఎంఆర్ఎఫ్ అని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. హాలియా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అనుముల, త్రిపురారం, పెద్దవూర, తిరుమలగిరి, నిడమనూరు మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన 33 మంది లబ్ధిదారులకు 9,67,000 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత ఎనిమిదేళ్లుగా రాజకీయాలకతీతంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నామని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వ పథకమైన ఎక్కువ శాతం ఆయా నాయకుల అనుచరులకు మాత్రమే లభించేవని కానీ తెలంగాణ ఏర్పాటు నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్‌పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, ఎంపీపీ బొల్లం జయమ్మ, డీసీసీబీ డైరెక్టర్ విరిగేనేని అంజయ్య, గుంటుక వెంకట్‌రెడ్డి, జయరాంనాయక్, పిడిగం నాగయ్య, రవినాయక్, దూళిపాల రామచంద్రయ్య, కామర్ల జానయ్య, బొల్లం రవి, బషీర్, సత్యనారాయణరెడ్డి, నల్లగొండ సుధాకర్, నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, గజ్జల లింగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిసిలు రాజకీయంగా ఎదగాలి: లింగంగౌడ్



మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 31 ప్రభాతవార్త

బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర బిసి సంక్షేమ సంఘం కాలమానిని పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద బిసి కుల సంఘాల నాయకులు ఆవిష్కరించారు. అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ కొత్త ఏడాదిలో ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నిండి ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. బిసిలు రాజకీయంగా ఎదగాలని, అన్ని రాజకీయ పార్టీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసిల రాజకీయ ఎదుగుదలకు చేయూతనందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి రవి, బంటు వెంకటేశ్వర్లుముదిరాజ్, మహేష్‌గౌడ్, జయమ్మ, ఎర్రబెల్లి దుర్గయ్య, కవిత, సుధాకర్, జయరాజ్, ఫారూక్, మురళి, సత్యనారాయణ, సావిత్రి, విజయ్, వంశీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణా రంగ కార్మికుల సంఘర్షణ



## యాత్రను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ అర్బన్,డిసెంబర్ 31 ప్రభాతవార్త

రవాణారంగ కార్మికుల సంఘర్షణయాత్ర విజయవంతం చేయాలని ఆర్టీసి ఫెడరేషన్ రాష్ట్రకార్యదర్శి చిన్నపాక లక్ష్మీనారాయణ కోరారు. శనివారం మాట్లాడుతూ రవాణారంగ కార్మికులకు వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాలని, ఆర్టీసి పరిరక్షణ, ఎంవియాక్టు 2019 రద్దు చేయాలని కోరుతూ ఈనెల 3 నుండి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా సంఘర్షణయాత్రణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘర్షణయాత్ర జనవరి 4న మిర్యాలగూడకు రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు డబ్బీకార్ మల్లేష్, తిరుపతి రామమూర్తి, పాపిరెడ్డి, ఎండి వసీం, శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం వెంకన్న, అశోక్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ అచూకీ కోసం గాలింపు ముమ్మరం

మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 31 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణం 6వ వార్డు ఇందిరమ్మకాలనీలో నివాసముండే దంపతుల్లో గుంటి యామిని(33) ఆత్మహత్య చేసుకోగా..ఇంటి నుండి అదృశ్యమైన శివరామకృష్ణ అచూకీ కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేసినట్లు మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ ముత్యాల రామమూర్తి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం డిసెంబర్ 30న సదరు రామకృష్ణ ఇంటి నుండి వెళ్లి సాగర్ ఎడమకాలువ సమీపంలో కనిపించడం..అక్కడి నుంచి అచూకీ లభ్యం కాకపోవడంతో అదృశ్యమైన కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఎస్ఐ రామమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి.



## గ్రామాల్లో నర్సరీ పనులను వేగవంతం చేయాలి

చింతపల్లి(మిర్యాలగూడరూరల్),డిసెంబర్ 31 ప్రభాతవార్త

ఎవెన్యూప్లాంటేషన్, బండ్ల ప్లాంటేషన్, ఇంటింటికి అవసరమైన మొక్కలను పెంచేందుకు గ్రామాల్లో నిర్వహిస్తున్న నర్సరీల్లో మొక్కలు పెంచే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని చింతపల్లి, బోట్యాతండా, గూడూరు గ్రామాల్లో వననర్సరీలను పరిశీలించారు. నర్సరీల్లో అందుబాటులో ఉన్న బ్యాగులు, మట్టి, విత్తనాలు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మొక్కల

# నియోజకవర్గ సమగ్రాభివృద్దే లక్ష్యం

## - ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నేరేడుచర్లరూరల్ ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యమని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆయన శనివారం నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో డిఎంఎఫ్‌టి రూ.10 లక్షలతో మేడారం నుండి అన్నా రం వరకు రోడ్డు పనులకు, మన ఊరు, మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.23 లక్షలతో పాఠశాల అభివృద్ధి పనులకు, ప్రాథమిక పాఠశాలలో రూ.5 లక్షలతో ప్రహరీగోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పార్టీ కార యకర్త నరేష్ భార్య లలిత కుటుంబసభ్యులకు రూ.2 లక్షల బీమా చెకు ్కను అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం పేద ప్రజల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ప్రతి కార యకర్త ఇంటికి కెసిఆర్ పెద్ద దిక్కులా ఉన్నారని, పారీ ్టకి కార్యకర్తలే పునాది అని,



కార్యకర్తల కోసం బిఆర్ఎస్ పార్టీ రూ.18 కోట్లను ఇన్సూ రెన్స్‌గా చెల్లిస్తుందన్నారు. గ్రామస్థాయి నుం డి పార్టీని పటిష్టపరచడంలో కార్యకర్తల పాత్ర క్రియాశీలకమని పేర్కొన్నారు. బిఆర్ఎస్‌పార్టీ ప్రవేశపెట్టిన భీమాపథకంలో సభ్యత్వం తీసుకోవాలని, పార్ ్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. హుజూర్ నగర్‌నియో జకవర్గంలో గతంలో జరగని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. శాశ్వత పనులతోపాటు అభివృద్ధి సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో గతంలో కన్నా అధికంగా అమలవుతున్నాయని పేర్కొనా ్నరు. ఈ కార్య క్రమ ంలో ఎంపిపి లక్కుమళ్ల



జ్యోతిభిక్ష ం, జడ్‌పిటిసి రాపోలు నర్సయ ్య, వైస్‌ఎంపిపి తాళ్లూరి లక్ష్మినారాయణ, టిఆ ర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్య,ఎంపి ‌టిసి మండల రాజేష్, సర్పంచ్ స్వాతి, చిల్లేపల్లి సహకార సంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, కల్లూరి సర్ప ంచ్ పల్లెపంగు నాగరాజు, బక్కయ్యగూడెం ఉపసర్పంచ్ కరణం నర్సయ్య,ఎంపివో శంకరయ ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చింతకుంట్ల సోమిరెడ్డి, అంజిరెడ్డి, ఇంజమూరి రాములు, నాగునాయక్, పనుపులేటి సైదులు, హిందు జ, సుదర్శన్, జగతయ ్య తదితరులు పాల్గొనా ్నరు.

# బైరు నరేష్ దిష్టిబొమ్మ దగ్ధం - నేరేడుచర్లలో రాస్తారోకో

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త

హిందు దేవతలను, అయ్యప్ప భక్తులను అసభ్యకరంగా మాట్లాడి కించపరిచిన బైరు నరేష్‌పై అఖిల భారత దీక్ష అయ్యప ్ప ప్రచార సమితి, హిందు పరిరక్షణ సమితి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం నేరేడుచర్లలో మిర్యాల గూడ- కోదాడ రహదారిపై రాస్తారోకో చేసి దిష్ ్టిబొమ్మ దగ్ధం చేసి ప్రధాన కూడలి నుండి పోలీస్‌స్టేషన్ వరకు ర్యా లీగా వెళ్లి ఎస్ఐ నవీన్‌కుమార్‌కు వినతిపత్రాన్ని ఇచా ్చరు. అయ్యప్ప భక్తులను, హిందు దేవతలను బైరు నరేష్ అసభ్య పదజాలంతో దూషించడం, అతని అనుచరుడు చిత్రం విశ్వనాథం సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు పోస్ట్ చేసినందున వీరిపై పిడియాక్ట్ కేసు నమోదు చేసి



చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎస్ఐకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొనా ్నరు. ఈ కార్యక్రమంలో హిందు పరిరక్షణ సమితి అధ్యక్షుడు పాల్వాయి నరేష్, అయ య్యప్ప భక్తులు అయిల శ్రీను, చిట్యాల శ్రీను, పురుషోత్తంరెడ్డి, దొంతిరెడ్డి కరుణారెడ్డి, దొంతిరెడ్డి వెంకటరమణారెడ్డి,



యారవ సురేష్, ఉపేందర్, గోవిందరెడ్డి, మల్లెంపల్లి గురవయ్య, మాజీ సర ్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, పత్తిపాటి విజయ్, బాల వెంకటేశ ్వర్లు, గజ్జ ల లక్ష్మణ్, తాళ్లూరి రమేష్, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, ఉరిమళ్ల రామ్మూర్తి, గొపగాని మార య్యగౌడ్, నాగిరెడ్డి, జింకల భాస్కర్, రామస్వామి, మాశెటి ్ట సైదయ్య, చిత్తలూరి సత ్యనారాయణ, మాశెట్టి మోహన్, నిమ ్మగడ్డ సుబ్బారావు తదితరులు

## ప్రగతి భవన్‌కు ముట్టడికి వెళ్లకుండా ముందస్తు అరెస్ట్



తిరుమలగిరి డిసెంబర్ 31 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పోలీస్ రి క్రూట్‌మెంట్‌లో జరుగుతున్న అవకతవకలకు నిరసనగా శనివారం రా ష్ట్ర యూత్ కాంగ్రె స్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రగతిభవన్ ముట్ ్టడికి వెళ్లకుండా ఎన్ఎస్‌యుఐ నాయకులను తిరుమలగిరి పో లీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్క ర్, పేరాల నరేష్, ఉపేందర్, సంతోష్, రషీద్, యశ ్వంత్ తదితరులున్నారు.

## తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు

## నూతనసంవత్సర శుభాకాంక్షలు : ఎమ్మెల్యే కిశోర్

తిరుమలగిరి డిసెంబర్ 31 ప్రభాతవార్త



తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు 2022 వీడ్కోలు చెప్పి 2023కు స్వాగతం పలుకుతూ తుంగతుర్తి నియోజక వర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నియోజకవర్గ ప్రజలు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఆయు రారోగ్యాలతో ఉండాలని, ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

## న్యూయర్ ప్రశాంతంగా జరుపుకోవాలి

తిరుమలగిరి డిసెంబర్ 31 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని ప్రజలు నూతన సంవత్సరం వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ శివకుమార్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యువత ఎలాంటి అలజడులు లేకుం డా ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. బైక్ రేసింగ్ లు ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా ఉండకూడదన్నారు.

## వైభవంగా విష్ణు పారాయణములు



మేళ్ళచెరువు డిసెంబర్ 31 ప్రభాతవార్త

స్థానిక శ్రీవెంకటేశ్వరసా ్వమి ఆలయంలో శనివారం ధనుర్మాస ఉత్స వ కార ్యక్రమాలలో భాగంగా శ్రీవిష్ణ సహస్రనా మ పారాయణములు, పంచామృతాభిషేకములు, పల్లకీ సేవలు, సప్త హారతులు, భజనలు, విశేష అర్చనలు అ త్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని నరసింహాచార్యులు, నల్లూరి తరుణాచార్యులు,సుదర్శనం ప్రసాదాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనా ్నరు.

## నూతన సంవత్సర వేడుకలలో ఎమ్మెల్యే



నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని రామాపురం రోడ్డులో త్రివేణి చికెన్ సెంటర్‌లో గంట సైదులు ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సరం వేడుకలలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఎమ్మెల్ ్యే నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తాళ్లూరి లక్ష్మినారాయణ, మండల టిఆర్ఎస్‌పార్టీ అ ధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, కల్లూరు సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీకాంత్, వింజమూరి రాజేష్, నందిపాటి హిందుజ, కొమర్రాజు వెంకట్, కార్తీక్ తదితరులు పాల్గొనా ్నరు.

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యుడిగా నగేష్

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యుడిగా నేరేడుచర్లకు చెందిన కొదమగుండ్ల నగేష్ ఎన్నికయ్యారు. ఈనెల 29, 30, 31 తేదీలలో ఖమ్మంలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహాసభలో నగేష్‌ను ఎన్నుకున్నారు. ఆయన సిపిఎం జిల్లా కమిటి సభ ్యుడిగా, పట్టణ కార్యదర్శిగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యుడిగా పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సమస్యలపై పోరాడుతామని నిరంతరం కార్మికులకు అందుబాటులో ఉంటామని అన్నారు. ఆయన నియామకం పట ్ల నేరేడుచర్ల పట ్టణ, మండల సిపిఐఎం అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## మన బస్తీ, మన బడి పనులను పరిశీలించిన డిఈవో



తిరుమలగిరి డిసెంబర్ 31 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని తొండ ఎంపిపిఎస్ ఎస్సీ కాలనీలో మన బస్తీ, మన బడి పనులను డిఈవో కె.అశోక్‌శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన బస్తీ, మన బడి కార ్యక్రమంలో మంజూరైనపనులు సకాలంలో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఈ విషయాన్ని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు గమనించాలన్నారు. ఆయన వెంట ఎంఈవో ఐ.శాంతయ్య, హెచ్ఎం



అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులునా ్నరు.

## నరేష్‌పై కేసు నమోదు చేయాలి

తిరుమలగిరి డిసెంబర్ 31 ప్రభాతవార్త

హేతువాది, నాస్తికుడు బైరు నరేష్ అయ్యప్పస్వామిని కించపరిచే విధంగా మాట్లాడిన అతనిని వెంటనే అరెస్ట్ చేసి కేసు నమోదు చేయాలని తిరుమలగిరి మండల అయ్యప్ప స్వాములు తెలంగాణ చౌరస్తాలో రాస్తారోకో చేసి అ నంతరం పోలీస్‌స్టేషన్‌లో నరేష్‌పై సిఐ రాజేష్, ఎస్ఐ శివకుమార్‌లకు లిఖితపూర్వకంగా శనివారం ఫిర్యాదు చేశా రు. పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో అయ్యప్ప గురుస్వాములు కంచర్ల శేఖర్‌గౌడ్,

# భీమా కోరేగావ్ యుద్ధం మహర్ల విజయం

**......ఏఐఎస్ఎస్‌డి**

*కొండమల్లేపల్లి,31డిసెంబర్, ప్రభాతవార్త:*
నేడు దేవరకొండ పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గ్రంధాలయం వద్ద ఆల్ ఇండియా సమతా సైనిక్‌ధళ్ సభ్యులు 1818జనవరి 1బీమా కోరేగావ్ గ్రామంలోజరిగిన యుద్ధం మహర్లు పొందిన విజయానికి గుర్తుగా విజయోత్సవ దివస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్‌ఇండియా సమతా సైనిక్ ధళ్‌నల్లగొండ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు భిక్షపతి హాజరై మాట్లాడుతూ చరిత్రలో జరిగిన ఎన్నో యుద్ధాలు ఆధిపత్యాన్ని ఆశించినవని, బీమా కోరేగా యుద్ధం మాత్రం మూల భారతీయుల మహోన్నత ఆత్మగౌరవ పోరాటంగా చరిత్రలో నిలిచిందన్నారు.ధళితులను మనుషులుగా చూడని అత్యంత హీనమైన దుర్భర జీవితాన్ని గడుపుతున్న అంటరానివారి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిందని 1821వ సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం బీమాకోరేగావ్ గ్రామంలో ఈ యుద్ధంలో మరణించిన మహావీరులకు యుద్ద విజయోత్సవ స్థూపాన్ని నిర్మించిందన్నారు. అనంతరం సభ్యులు మహార్‌యోధులను,వారి పోరాట ప్రతిభను స్మరించుకున్నారు. యుద్ధంలో అసువులు బాసిన వీరుల స్థూపం చిహ్నాల పత్రికను చేతబూని నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆల్‌ఇండియా సమతా సైనిక్ దళ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఏకుల సురేష్; నాయకులు ఆడెపు సతీష్, కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు గోపాల్, దేవరకొండ మండల ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, సింగం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## యుజన కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

*కొండమల్లేపల్లి,31డిసెంబర్, ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐ,కానిస్టేబుల్ ఉద్యోగ నోటిఫికేషన్‌లో జరుగుతున్నఅవకతవకలపై తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి పిలుపుమేరకు నేటి చలో ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా కొండమల్లేపల్లి యువజన కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా కొండమల్లేపల్లి యువజన కాగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉధ్యమాలను ఆపలేరని , ప్రశ్నించే గొంతుకలను మూసివేసే పద్దతి ఈ రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని , ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అరెస్టులు చేయడం మానేసి ఎస్ఐ,కానిస్టేబుల్‌అభ్యర్థుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయినవారిలో మూడవత్ మంగ్యానాయక్,రమావత్ సేవనాయక్, పెద్దిశెట్టి మహేందర్,చేపురి కార్తిక్, తదితరులు ఉన్నారు. కాగా వారికి మద్దతుగా కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమాన్‌రెడ్డి పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు.

## అజంతా పరిశ్రమకు మూసివేత ఉత్తర్వులు

*బీబీనగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త :*
మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలోగల అజంతా కెమికల్ పరిశ్రమను గతంలో మూసి వేయాలని పొల్యూషన్ బోర్డు అధికారులు ఉత్తర్వులు ఇచ్చిన నేపద్యంలో తిరిగి పరిశ్రమ నడుపుటకు అనుమతి ఇవ్వాలని యాజమాన్యం కొరగా శనివారం వారి వినతిని తిరస్కరిస్తూ పరిశ్రమను మూసివేస్తున్నట్లు ఉత్తర్వుల జారీ పత్రాలను కంపెనీ సిబ్బందికి అంద జేశారు. ఇదిలా ఉండగా రసాయన పరిశ్రమలను మూసివేయాలని డిమాండ్ చేస్తే గత 58 రోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో చెరుకు బాస్కర్ గౌడ్, చింతల సుదర్శన్‌రెడ్డి, భువనగిరి స్వామిగౌడ్, ఎర్కల శ్రీనివాస్ గౌడ్, దేశం ముత్యాలు, ఊటికొండ రాజు, గొరిగె మహేష్, దండెం ప్రభాకర్, దొడ్డి జంగయ్య, ఎట్టెయ్య, జహంగీర్, అఫ్రోజ్ అలీ, మూల స్వామి, శ్రీరాములు, బాల్‌రాజు, బాల్‌నర్సింహ, ప్రకాష్, అంజనేయులు, అప్పదాస్ తదితరులు ఉన్నారు.

## బైరి నరేష్‌ను అరెస్టు చేయాలి

*గుండాల, డిసెంబర్ 31 ప్రభాతవార్త :*
అయ్యప్పస్వాముల మాలలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరీ నరేష్‌ను వెంటనే అరెస్టు చేయాలని మండలంలోని సుద్దాల అఖిలపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసులా వ్యాఖ్యలు చేసిన నరేష్‌ను తక్షణమే అరెస్టు చేయకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడ మదుసూదన్‌గౌడ్, ఆలయ కమిటి చైర్మన్ ఏలే లింగం, నాయకులు కాసం నాగేష్, యామగాని కిష్టయ్య, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## బైరీ నరేష్ దిష్టిబొమ్మ దగ్ధం

*బీబీనగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త :*



హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరీ నరేష్‌పై పీడియాక్ట్ నమోదు చేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ శనివారం మండల కేంద్రంలో బైరీ నరేష్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లుట్ల బాలకృష్ణ, చెరుకు బాల్‌రాజుగౌడ్, పొట్ట నవీన్, బెండ ప్రవీన్, పంజాల సురేష్ గౌడ్, కాసుల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు డైపర్స్ అందజేత

*చిట్యాల రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త*



మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలోని సుమారు 75 మంది చిన్నారులకు శనివారం జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శానిటేషన్ డైపర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ, సీడీపీవో కవిత, ఏసీడీపీవో వెంకటమ్మ, జీఎంఆర్ ప్రతినిధి గోరంట్ల శ్రీనివాస్, నిర్వాహణాధికారులు సంతోష్, భానుప్రసాద్, అంగన్‌వాడీ టీచర్లు బండమీది శమంత, మండలోజు లక్ష్మీ, రాచకొండ కళమ్మ, బత్తుల ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## బైరి నరేష్ దిష్టిబొమ్మ దగ్ధం

*చిట్యాల రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త*



అయ్యప్ప స్వామి, హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను దిష్టిబొమ్మను శనివారం మండల పరిధిలోని పెద్దకాపర్తిలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మోర ధనుంజయ మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బతినేలా దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం హిందూ సమాజంపై దాడి చేసినట్లేనన్నారు. నరేష్‌పై ప్రభుత్వం, పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని అంతే కాకుండా భవిష్యత్‌లో ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేని యెడల హిందూ సమాజమంతా పోరాటం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## పాఠశాలలో నూతన సంవత్సరం వేడుకలు

*నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 31 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023 నూతన సంవత్సరం సందర్భంగా బాల బాలికలు ఆట పాటలతో సంతోషంగా ఆడంబరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాలికలు, బాలురునృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధా ్యయులు బట్టు మధు, ఉపాధ్యాయులు శ్రీదేవి,శ్రీనివా స్, కోటిరెడ్డి, సబియా, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలకు ఖండన

*చిట్యాల రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త*
నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై అసత్య ఆరోపణలు తగవని వాటిని ఖండిస్తున్నామని బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల కార్యదర్శి తుమ్మల నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలకు ఎమ్మెల్యే ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడుతున్నారని, ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో గ్రామాల్లో తిరుగుతూ ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను ప్రజలకు చేరేలా కృషి చేస్తున్నారని, విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అభినందించిన విషయాన్ని ఆరోపణలు చేసే వ్యక్తులు గుర్తెరగాలని హితవు పలికారు. కొంత మంది చేసే అసత్య ఆరోపణలతో పార్టీకి చెడ్డపేరు వస్తుందని ఆరోపణలు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## విద్యుత్ షాక్‌తో గెదె మృతి

*భువనగిరి టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త :*



నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు జక్కా రాజిరెడ్డికి చెందిన గేదె ప్రమాదవశాత్తు కరెంట్ షాట్‌తో మృతిచెందింది. గెదె విలువ సుమారు రూ. 75000 ఉంటుందని రైతు తెలిపారు. రైతు రనాజిరెడ్డిని ప్ర భుత్వం ఆదుకోవాలని కోరారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

**..... రమావత్ రమేష్ నాయక్**


*కొండమల్లేపల్లి,31డిసెంబర్,ప్రభాతవార్త:*
దేవరకొండ నియోజకవర్గంలోని ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ బహుజన సమాజ్‌పార్టీ దేవరకొండ నియోజవర్గ ఇన్చార్జ్ రమావత్ రమేష్ నాయక్ నూతన సంవత్సర వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని కోరారు.యువకులు బైక్‌లమీద తిరిగేవారు హెల్మెట్ ధరించాలని, ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా బైక్‌పై మితిమీరిన వేగంతో వెళ్లవద్దని సూచించారు.అందరూ సుఖ సంతోషాలతో నూతన సంవత్సరం జరుపుకోవాలని అన్నారు.

## పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

*నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 31 ప్రభాతవార్త*
పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆర్ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలోని ఎస్సీ కాలనీలో శనివారం నిర్వహించిన పౌరహక్కుల సదస్సులో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులకు, విదేశీయులకు పౌర హక్కులను కల్పించిందన్నారు. జీవించే హక్కు, వ్యక్తి స్వాతం త్ర్యపు హక్కుతోపాటు అనేక రకాల హక్కులను భారత ప్రజలకు కల్పించిందన్నారు. ఈ కార ్యక్రమంలో ఎంపిపి ఎల్లబోయన లింగయ్య, సర్పంచ్ సుంకర వాణి శ్రీరామ్మూర్తి, కార్యదర్శి శ్రీనివాస్, ఎస్సీ హాస్టల్ ఇంఛార్జ్ భాస్క ర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి ఘన సన్మానం

*దామరచర్ల డిసెంబర్ 31 ప్రభాతవార్త*



రాష్ట్రస్థాయిలో ఉత్తమ పోలీస్‌స్టేషన్లలో 7వ స్థానం పొందిన వాడపల్లి స్టేషన్ సిబ్బందిని శనివారం దామరచర్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సనా ్మనించారు. మండల రైతు సమన ్వయ సమితి అధ్యక్షులు కుందూరు వీరకోటిరెడ్డి నివాసంలో జరిగిన ఈ కార్య క్రమానికి ఎస్ఐ మామిడి రవికుమార్, హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డి, అనిల్‌లకు శాలువాలు కప్పి కేక్ కట్ చేయించారు. ఉద్యోగంలో మరింత ప్రతిభ కనబరిచి ఉన్నతస్థాయికి ఎదగాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పడిగపాటి కోటిరెడ్డి, ఎంపిటిసి సోము సైదిరెడ్డి, ఆంగోతుహాతీరాం, ఎస్‌కె.నాగుల్‌మీర, బాల సత్యనారాయణ, బైరం గోపి, కొండారపు వీరసైదులు, మాజీ సర్పంచ్ వీరబాబు, వినోద్‌నాయక్, అజ్మీరా మాలు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

..... సిఐ సత్యనారాయణ



అడవిదేవులపల్లి,31డిసెంబర్, (ప్రభాతవార్త): నూతన సంవత్సర వేడుకలను గ్రామ ప్రజలు ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని ,ఎవరైనా శాంతభద్రతకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ రూరల్ సిఐ సత్యనారాయణ హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని బాల్నేపల్లి గ్రామంలో స్థానిక గ్రామ పంచాయితీనందు రౌడీషీటర్లకు, సిఆర్‌పిసి రెస్పాండర్లకు నేరాలకు పాల్పడకుండా కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరైనా చట్టవ్యతిరేక ఖ్యక్రమాలకు పాల్పడితే వారిపై పిడియాక్ట్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగులపల్లి ఎస్ఐ కె. నరేష్, జడ్పిటిసి కుర్ర సేవ్య ఎంపిపి ధనావత్ బాలాజి నాయక్, గ్రామసర్పంచ్ భీమ్లానాయక్, జీలకర్రకుంట తండా సర్పంచ్ పకీర, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరు నరేష్‌పై చర్యలు తీసుకోవాలి

....... స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

కేతేపల్లి,31డిసెంబర్, (ప్రభాతవార్త):



హిందూ దేవి, దేవతలపై,అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరు నరేష్ పై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బిజెపి నాయకులు, అయ్యప్పస్వాములు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా బైరునరేష్ మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదని అన్నారు.వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, అయ్యప్ప మాలధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం సందర్భంగా పాఠశాలకు సామాగ్రి అందజేత

నకిరేకల్,31డిసెంబర్,(ప్రభాతవార్త):



నూతన సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా నకిరేకల్ మండలం లోని ఎంపిపిఎస్ కడపర్తి పాఠశాలకు ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు అరూరి యాదప్రియ,బిసిసంఘం రాష్ట్ర కార్యదర్శి అరూరి వెంకటేశ్వర్లు దంపతులు శనివారం 10వేల రూపాయల విలువచేసే సామగ్రిని అందజేశారు. పాఠశాలకు అవసరమయ్యే కుర్చీలు, భోజన ప్లేట్లు, విద్యార్థులకోసం స్కిప్పింగ్ రోప్స్, చెస్‌బోర్డులు, పలకలు, పెన్సిల్స్,ఎగ్జామ్ ప్యాడ్, తదితర వస్తువులను యాదప్రియ, వెంకటేశ్వర్లు దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి అందజేశారు. అదేవిధంగా స్వీట్లు,చాక్లెట్స్ పంపిణీ చేశారు. ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో ఆనంతోత్సాహాలు నింపాలని ,సుఖసంతోషాలు కలగాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు నడికుడి వెంకటేశ్వర్లు, యాత4ఆకుల సోమయ్య, ఏర్పొండ వెంకన్న, యాదగిరి, మహేష్, జెడ్పిహెచ్ఎస్ కడపర్తి హెచ్ఎం వలస రామలింగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్పాంజలి, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుత్తా అమిత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నల్లగొండ టౌన్, డిసెంబర్ 31 (ప్రభాతవార్త)



తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు, గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ నుండి పట్టణంలోని నాగార్జున కాలనీలోని స్వగృహానికి ఆయన చేరుకోవడంతో కార్యకర్తలు, అభిమానులు బాణాసంచా కాల్చి ఘన స్వాగతం పలికారు. అభిమానులు, కార్యకర్తల హర్షధ్వానాల మధ్య ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం పట్టణంలోని లెప్రసీ హెల్త్ సెంటర్‌లో లెప్రసీ రోగులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రోగుల మధ్య కేక్ కట్ చేసి లెప్రసీ హెల్త్ సెంటర్‌కు రూ. 3.75 లక్షల చెక్కును విరాళంగా అందజేశారు. హెల్త్ సెంటర్ సిబ్బంది విజ్ఞప్తి మేరకు ఇద్దరు రోగులకు ట్రైసైకిళ్ల వారం రోజుల్లో అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం తన సతీమణితో కలిసి వారికి స్వయంగా భోజనాలు వడ్డించారు. అనంతరం ఆయన స్నేహితులు చలసాని రాజీవ్‌తో పాటు మరో 100 మంది మిత్రులు గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమిత్‌రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి బాటలో నడుస్తానని, ట్రస్టు తరపున సేవలు అందిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. బిఆర్ఎస్ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని, ఆయన చూపిన మార్గంలో బిఆర్ఎస్ పార్టీ లక్ష్యానికి అనుగుణంగా నడుచుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానని, రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ఎలాంటి బాధ్యతలు అప్పగించినా పార్టీ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ల ఆదేశాలను అనుసరిస్తూ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, జడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## విజేతలకు బహుమతుల పంపిణీ

నిడమనూరు, డిసెంబర్ 31 (ప్రభాతవార్త)




మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రం సౌజన్యంతో నిడమనూరు, త్రిపురారం మండలాల కబడ్డీ, వాలీబాల్, షాట్‌పుట్, రన్నింగ్ పోటీలను నిర్వహించగా ఆయా పోటీల్లో గెలుపొందిన వారికి శనివారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కబడ్డీలో మోడల్ స్కూల్, మైనార్టీ స్కూల్‌లో సంయుక్తంగా గెలుపొందగా వాలీబాల్‌లో మైనార్టీ స్కూల్ ప్రథమ బహుమతిని సాధించగా ముకుందాపురం ఉన్నత పాఠశాల ద్వితీయ బహుమతి సాధించింది. షాట్‌పుట్‌లో త్రిపురారం మోడల్ స్కూల్ విద్యార్థి శివ ప్రథమ బహుమతి, మైనార్టీ స్కూల్‌కు చెందిన సంజు ద్వితీయ బహుమతి సాధించారు. 100 మీటర్లు, 200 మీటర్ల రన్నింగ్‌లో గణేష్, సంజు, భరత్, నేశికల్లు ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. ఈ కార్య క్రమంలో తిరుమల గిరి ఎంపిపి భగవాన్‌నాయక్, తెలంగాణ యువజన సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రుద్రాక్షి నర్సింహ, జన్నపాల రమేష్, నర్సిరెడ్డి, వేముల బాలరాజు, యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## జగతయ్య ఆశయసాధనకు కృషి చేయాలి

నల్లగొండ టౌన్, డిసెంబర్ 31 (ప్రభాతవార్త)



జెర్రిపోతుల జగతయ్య ఆశయసాధనకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తండు సైదులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డిలు అన్నారు. శనివారం పట్టణంలోని మర్రిగూడ జంక్షన్ వద్ద జగతయ్య 14వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగతయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. మర్రిగూడ ప్రజల కష్టసుఖాలను తెలుసుకుని వారికి అండదండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమాల్లో జగతయ్య కుమారుడు అశోక్, పిల్లి రామరాజు యాదవ్, బొజ్జ దేవయ్య, మాజీ ఎంపిపి బొజ్జ వెంకన్న, నర్సింహ, శ్రీధర్‌రెడ్డి, శంకర్, గోవర్ధన్, ఉపేందర్, జెర్రిపోతుల లింగయ్య, అశోక్‌రెడ్డి, బొజ్జ రాజు, భీపంగి ముత్తయ్య, బొజ్జ స్వామి, రమేష్, వెంకట్‌రెడ్డి, ప్రేమ్, నకిరేకంటి నగేష్, బొజ్జ వెంకన్న, కృష్ణయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఆపత్కాలంలో ఆపద్బాంధవుడు సిఎం కెసిఆర్

.... నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి,31డిసెంబర్,(ప్రభాతవార్త):



రాష్ట్రంలోని పేద ప్రజలకు ఆపత్కాలంలో ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎం సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. కేతేపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన ఇట్టమల్ల నరేష్‌కు 2లక్షల50వేలు, ఉప్పలపహాడ్ గ్రామానికి చెందిన ఎర్రుల నాగరాజుకి 1లక్షరూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయించి బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ ప్రజల ప్రాణాలకు విలువనిచ్చి వారి కోసం తాను అహర్నిషలు కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉండి వైద్యఖర్చులుచెల్లించలేని పరిస్థితిలో సిఎం సహానిధి అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

...... దైద రవీందర్

నకిరేకల్,31డిసెంబర్,(ప్రభాతవార్త):

నకిరేకల్ సుందరయ్య నగర్‌కు చెందిన సోమిడి శ్రీనివాస్‌రెడ్డి(చింటు)రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందారు. కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గఇన్చార్జ్ దైద రవీందర్ శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీనివాస్‌రెడ్డి భౌతికకాయాన్నిసందర్శించి, మృతుడి తల్లి అండాలమ్మను ఓదార్చి,ధైర్యం చెప్పారు. తక్షణ సహాయంగా 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడుముద్దం విజయ్, భూతుకూరి వెంకట్‌రెడ్డి, ఎండి. యూసుఫ్, పందిరి సతీష్‌లు ఉన్నారు.



# తెలంగాణ రాజకీయాలను మలుపు తిప్పే శక్తి మాదిగలదే

*కోదాడ టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

ఎస్సీ వర్గీకరణ సాధనకై కేంద్రంలోని బిజెపితో తాడోపేడో తేల్చుకునేందుకు యావత్ మాదిగ జాతి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్య క్షుడు గోవిందు నరేష్ మాదిగ పిలుపునిచ్చారు. శనివార ం స్థానిక ఎంఎస్ కళాశాలలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం శాంతియుతంగా, ప్రజాస్వామికంగా 20 ఏళ్లుగా మాదిగ జాతి చేస్తున్న పోరాటం దేశ చరిత్రలో అమోఘమైనదన్నారు. పాలకులకు చిత్తశుద్ధి, నిజాయితీ లేకపోవడంతోనే ఎస్సీ వర్గీకరణ సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు బిజెపి ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ వచ్చిందని, పార్లమెంట్‌లో బిల్లు పెట్టే దగ్గర నిర్లక్ష్యం చేస్తూ మాదిగలను దగా చేస్తుందన్నారు. బిజెపి మెడలు వంచి వర్గీకరణను సాధించుకోవాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో బిల్లు పెట్టకుండా బిజెపి నేతలు మాదిగల వద్దకు రావద్దని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధి జనాభా కలిగిన మాదిగలు మాత్రమేనని, తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేసే శక్తి కేవలం మాదిగ జాతికి మాత్రమే ఉందన్నారు.



మాదిగలను దూరం చేసుకుంటే బిజెపి తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపూరి రాజు, బొజ్జ సైదులు, సునీల్, ఇరుగు శ్రీశైలం, కర్ల విజయరావు, వడ్డేపల్లి కోటేష్, కొత్తపల్లి అంజయచ్చ, బొడ్డు కుటుంబరావు, లంజపల్లి శ్రీను, పిడమర్తి వెంకట్రావ్, మల్లెపంగు సూరి, కత్తి శ్రీను, కొత్తపల్లి లక్ష్మణ్, దున్న అభిమన్యు, ఒగ్గు యేసోబు, మౌలానా, పోలంపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## హేతువాది బైని నరేష్‌ను కఠినంగా శిక్షించాలి

*కోదాడ టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

హిందూ దేవతలను ధూషించి హిందువుల మనోభావాలను కించపరిచిన హేతువాది బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి యాదా సురేష్, భజరంగ్‌దళ్ మండల అధ్యక్షుడు యరగాని పవన్‌లు డిమాండ్ చేశారు. శనివారం పట్ట ణంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో బైరి నరేష్‌పై ఫిర్యాధు చేశారు. సిఐ శివశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. అతని వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నరేష్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ యాదా నవీన్,



పవన్, అంబడికర్ర వెంకటేష్, ఓరుగంటి సాయి, రౌతు కళ్యాణ్, జయకృష్ణ, విజయ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ కాంపిటీషన్‌లో కన్సోలేషన్ బహుమతి సాధించిన అల్లిక శ్రీను

*కోదాడ రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

తెలంగాణ ఫోటోగ్రఫీ అకాడమీ అనుబంధంతో ఖమ్మం ఫోటోఆర్ట్స్ ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన 10వ జాతీయ ఫోటోగ్రఫీ వర్క్‌షాప్ నందు స్పాట్ కాంపిటీషన్‌లో ఆర్టిస్టిక్ పోర్ట్రేట్ విభాగం నందు కోదాడకు చెందిన ఫోటోగ్రాఫర్ అల్లిక శ్రీను కన్సోలేషన్ బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్ బొమ్మల వెంకన్న శ్రీనుకు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా అల్లిక శ్రీను మాట్లాడుతూ గత చరిత్ర జ్ఞాపకాలను గుర్తు చేసేదే ఫోటోగ్రఫీ అని, అలాంటి ఫోటోగ్రఫీని ప్రతి




ఒక్కరు మరిచిపోకుండా ఉండాలని ఇలాంటి కాంపిటీషన్ ప్రోగ్రాం పెట్టి ఫోటోగ్రాఫర్‌లో ఉన్న టాలెంట్‌ను బయటకు తీస్తున్న తెలంగాణ ఫోటోగ్రఫీ అకాడమీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలి

*కోదాడ టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

శాంతియుతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని పట్టణ ఎస్ఐ రామాంజనేయులు అన్నారు. శనివారం స్థానిక త్రివేణి డిగ్రీ కళాశాలలో జరిగిన కమ్యూనిటీ పోలీస్ వ్యవస్థపై విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. విద్యార్థులు, యువత, నూతన సంవత్సర వేడుకల సందరర్బంగా ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా చూడాలని, నిర్ణయించిన సమయం మేరకు వేడుకలు జరుపుకోవాలన్నారు. ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీస్ అని, శాంతిభద్రతలకు భంగం కలగకుండా చూడాల్సిన భాద్యత ప్రజలపై ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ కెపి చారి, హెడ్‌కానిస్టేబుల్ మండల హుస్సేన్‌గౌడ్,



కోటి, విద్యా సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ శివకుమార్, సీనియర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫాస్టర్ మృతికి సంతాపం

*నడిగూడెం, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

స్థానిక బేతెస్థ ప్రార్ధనా మందిరం ఫాస్టర్ గనికొండ యోహాన్ మృతి పట్ల పలువురు ఫాస్టర్లు, నాయకులు శనివారం సంతాపం తెలిపారు. ఆయన భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లా ఫాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ యోహాన్ మృతి తీరని లోటన్నారు. గొప్ప ఫాస్టర్‌ను కోల్పోయినట్లు పేర్కొన్నారు. డేవిడ్‌రాజు, జాకబ్‌రాజు, కాసాని ఏసురత్నం, జాన్ విక్టర్‌బాబు, సుందర్‌రావు, ప్రభుదాస్, సామేల్, కరుణాకర్, కిషోర్, ఎన్‌జీవోస్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దున్నా శ్యామ్ తదితరులు యోహాన్ మృతి పట్ల సంతాపం తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



## యానాల వీరారెడ్డి స్ఫూర్తితో ఉద్యమించాలి

*కోదాడ రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

పీడిత ప్రజల ప్రియతమ నేత కామ్రేడ్ యానాల వీరారెడ్డి 32వ వర్ధంతిని శనివారం కెఆర్ఆర్ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి చందర్‌రావు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి పాల్గొని మాట్లాడుతూ నాగారం మండలం వర్ధమానుకోటలో నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన వీరారెడ్డి దేవరకొండ నియోజకవర్గంలో బలమైన విప్లవోద్యమాలు ని ర్వహించారన్నారు. సమాజంలోని దోపిడి, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన పోరాటం నిర్వహించాడని, సారా వ్యతిరేక ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించడమే కాకుండా పీడిత ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించాడన్నారు. నేడు బిజెపి ప్రభుత్వం ఫాసిస్టు విధానాలకు తెరలేపిందని, దానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించడమే వీరారెడ్డికి నిజమైన నివాళి అన్నారు. వీరారెడ్డి స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు వెంకటేష్, రాకేష్‌కుమార్, మధు, పల్లవి, శిరీష, మహేశ్వరి, భవాని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం చేసుకోవాలి

*నడిగూడెం, డిసెంబర్ 31 ప్రభాతవార్త*



ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేసుకోవాలని ప్రకృతి వ్యవసాయ ప్రచారకర్త మొలుగూరి గోపి అన్నారు. శనివారం మండల పరిధిలోని రత్నవరం గ్రామంలో రైతు వ్యవసాయ క్షేత్రంలో జీవామృతం తయారీపై రైతులకు వివరించారు. ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. పండిన పంటను ఆహారంగా తీసుకోవాలన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులు, తెగుళ్ల మందులను ఉపయోగించకుండా అందుబాటులో ఉన్న సహజ సిద్ధ వనరులతో ఎరువులు, ద్రావణాలు తయారు చేసుకోవచ్చన్నారు. భూసారం పెరుగుతుందని, పెట్టుబడులు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రామారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో నూతన సంవత్సర వేడుకలు

*మునగాల, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలోని ఇందిరా వృద్ధాశ్రమంలో శనివారం కోదాడకు చెందిన ఎస్ఆర్ఎం స్కూల్ విద్యార్థులు వృద్ధులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ చంద్రం వాసు మాటా ్లడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే మానవత్వం పట్ల అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుల అరెస్టు



*నడిగూడెం, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

కానిస్టేబుల్స్ ఈవెంట్స్‌లో జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టగా పాల్గొనేందుకు వెళ్తున్న మండల యూత్ కాంగ్రెస్ నాయకులను శనివారం స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు నష్టం చేసే చర్యలను చేపట్టడం సరైంది కాదన్నారు. ఉద్యోగ నియామకాల్లో అవకతవకలకు పాల్పడుతూ అభ్యర్థులను నష్టపరుస్తున్నారన్నారు. పోలీస్ ఈవెంట్స్‌లో జరుగుతున్న అవకతవకలను సరిదిద్దాలని లేని పక్షంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గుండు మహేందర్, శ్రీరామ్, గోపాల్, విజయ్, సందీప్, సురేష్, లింగయ్య, వెంకన్న, వీరబాబు, వెంకటేష్, వంశీ, రాహుల్, మహేష్ పాల్గొన్నారు.

# కళ్యాణ మండప నిర్మాణంలో కమ్మ సోదరులంతా భాగస్వామ్యం కావాలి



కోదాడ రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

కమ్మ వారి కళ్యాణ మండప నిర్మాణంలో కమ్మ సోదరులందరూ భాగస్వామ్యం కావాలని మాజీ మంత్రి వీరేపల్లి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని దుర్గాపురం క్రాస్‌రోడ్డు వద్ద కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కళ్యాణ మండపం నిర్మాణ పనులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కళ్యాణ మండపం నిర్మాణంలో కమ్మ సోదరులందరూ భాగస్వాములై సహాయ సహకారాలు అందించి త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చే విధంగా కృషి చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. సహకరించిన దాతలకు, క్రియాశీలకంగా ఉండి నిర్మాణ పనులను చూస్తున్న కమిటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాకతీయ సేవా సమితి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మాజీ మంత్రి వీరేపల్లి లక్ష్మీనారాయణ దంపతులను శాలువా, పూలబొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పెదనాటి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వేమూరి సురేష్, పోటు రంగారావు, రావెళ్ల సీతారామయ్య, గంటా సత్యనారాయణ, ముత్తవరపు పాండురంగారావు, వీరేపల్లి నాగేశ్వరరావు, కొత్త బ్రహ్మయ్య, సామినేని నరేష్, ముత్తినేని జగన్‌మోహన్‌రావు, ఉన్నం హనుమంతరావు, మల్లెల శ్రీనివాసరావు, కట్టా సతీష్, మల్లెల ఆదినారాయణ, బొల్లు రాంబాబు, లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు నిత్య అన్నదానం



చౌటుప్పల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం ఏఐసిసి సభ్యురాలు పాల్వాయి స్రవంతిరెడ్డి, గట్టు కళాధర్‌గౌడ్-పావని దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, డిఎంహెచ్ఓ డా॥మల్లికార్జున్‌రావు, డా॥సుమన్ కల్యాణ్, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు, తూర్పాటి శంకర్, కాంసెట్టి భాస్కర్‌గుప్తా, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ముప్పిడి సైదులుగౌడ్, తిరుపతి రవీందర్, నల్ల నరేందర్‌రెడ్డి, తాడూరి పరమేష్, కందుల వెంకటేశం, పెద్దగోని రమేష్, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, మెండె మల్లేశం, ఉష్కాగుల నాగరాజు, ఆలయ అర్చకులు ఓకాంశశాస్త్రి తదితరులున్నారు.

## అర్హులందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు అందిస్తాం



చౌటుప్పల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని సర్పంచు వెలువర్తి యాదగిరి అన్నారు. దండుమల్కాపురంలో శనివారం సర్పంచు అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులైన వారికి అందించేందుకు కృషి చేస్తామన్నారు. సొంత ఇండ్ల స్థలం ఉన్న వారికి సైతం ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మాన్యా నాయక్, తహశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఎంపిడిఓ సందీప్‌కుమార్, ఆర్ఐ బాణాల రాంరెడ్డి, ఎంపిటిసి చిట్టంపల్లి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

## స్నేహపూర్వక వాతావరణంలో క్రీడా పోటీలను నిర్వహించుకోవాలి

చౌటుప్పల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త



జుక్రీడా పోటీలు యువతలో మానసిక ఉల్లాసం, క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు దోహదపడుతాయని మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజులు అన్నారు. జెఆర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో తంగడపల్లిలోని ముస్కు మధుసూదన్‌రెడ్డి స్టేడియంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్స్‌ను వారు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ క్రీడా పోటీలను నిర్వహించుకోవాలని, గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ జొర్రిగల జ్ఞానేష్, గుండెబోయిన వేణు తదితరులున్నారు.

## అనాధ ఆశ్రమంలో అమిత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

చౌటుప్పల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త



చౌటుప్పల్ పట్టణంలోని అమ్మా..నాన్న అనాధ ఆ శ్రమంలో శాసన మండలి సభ్యులు గుత్తా సుఖేందర్‌రెడ్డి కుమారుడు గుత్తా అమిత్‌రెడ్డి జన్మదిన వేడుకలను అనాధల మధ్య ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసుకుని వేడుకలను నిర్వహించారు. అనంతరం అనాధలకు అన్నదానం చేశారు. తమవంతుగా ఆశ్రమ నిర్వాహణ కోసం రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచికంటి భాస్కర్‌గుప్తా, డాకోజు లక్ష్మీనారాయణ, చెవ్వగోని వెంకటేశం, గోశిక నరేందర్, వెంకన్న, బొబ్బిళ్ల శ్రీరాములు, ఆశ్రమ నిర్వాహకులు గట్టు శంకర్ తదితరులున్నారు.

## నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

నడిగూడెం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



మండలంలోని సిరిపురం ప్రాథమిక పాఠశాల, నడిగూడెం బాలికల ఉన్నత పాఠశాలలో మన ఊరు - మన బడి పథకంలో భాగంగా చేపట్టిన పనులను శనివారం ఎంఈవో సలీం షరీఫ్ పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధిలో భాగంగా మన ఊరు - మన బడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చర్యలు తీసుకోవాలని ఎస్ఐకు వినతి

నడిగూడెం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

బైరి నరేష్ అయ్యప్ప స్వామి, హిందూ దేవతలను దూషించినందుకు



నిరసనగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం అయ్యప్ప మాలధారులు ఎస్ఐ ఎం. ఏడుకొండలుకు వినతిపత్రం అందజేశారు. దూషించిన నరేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పసుపులేటి యాదగిరి, కొండా ఉపేందర్, గణేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామిని కించపరిచిన నరేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

చౌటుప్పల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

అయ్యప్ప స్వామి, హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసిన బైరు నరేష్‌పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని జాతీయ రహదారిపై నిరసన, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన



వినతిపత్రంను పోలీస్ ఇన్స్‌పెక్టర్ మల్లికార్జున్‌రెడ్డికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు, తూర్పాటి శంకర్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, కాంసెట్టి భాస్కర్‌గుప్తా, అంతటి రాము, పెద్దగోని రమేష్, బొబ్బిళ్ల సామ్రాట్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, తురుమిళ్ల నరేందర్, కాసోజు మధు తదితరులున్నారు.

### హిందూ దేవుళ్లను అవమానపరిస్తే సహించేది లేదు

బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సాయిరాజ్



తిరుమలగిరి సాగర్, డిసెంబరు 31, ప్రభాతవార్త: హిందూ దేవుళ్లను అవమానపరిస్తే సహించేది లేదని బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సాయిరాజ్ అన్నారు. శనివారం తిరుమలగిరిసాగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హిందూదేవుళ్లను, అయ్యప్పస్వామిపైన అవమానపరిచేలా వ్యాఖ్యలు చేసిన బైరు నరేష్‌పై వెంటనే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొంత మంది వ్యక్తులు కావాలనే హిందూ సమాజాన్ని విభజించేందుకు అంబేద్కర్ లాంటి మహోన్నత వ్యక్తుల ఫోటోలు పెట్టుకొని విద్వేష ప్రసంగాలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. అనంతరం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిటిషన్ ఇచ్చారు. కార్యక్రమంలో రామాంజి, వినయ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల
# అప్రమత్తంగా ఉండాలి

*హుజూర్‌నగర్ డిసెంబర్ 31 ప్రభాతవార్త*



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటి డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ఎండి.నిరంజన్, జిల్లా కీటకజనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ సాహితి అన్నారు. ఈనెల 31న అమరవరం గ్రామంలో ఏరా ్పటైన వైద్య శిబిరాన్ని సందర్శించి వారు మాట్లాడుతూ ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించడంతోపాటు వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా శుభ్రమైన తాగునీరు, వేడి వేడి ఆహార పదార్థాలను మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీటి కుంటలు పూడ్చివేయడం ద్వారా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను కూడా అరికట్ట వచ్చని, ప్రతి శు క్రవారం తప్పకుండా డ్రైడే పాటించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యా ధికారి డాక్టర్ ప్రశాంత్, సబ్ యూనిట్ అధికారులు శ్రీనివాసరాజు, అంజయ్య, మండల ఆరోగ్య విస్తరణ అధికారి గజగంటి ప్రభాకర్, ఆరోగ్ య కార ్యకర్ ్తలు రామకృష్ణ, శ్రీనివాస్, విజయ, వరలక్ష్మి, విజయలక్ష్మి, అలివేలు మంగ, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ జెడ్పీటీసి జన్మదిన వేడుకలు


*నెల్లికుదురు, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



మండల మాజీ జెడ్పీటీసి సభ్యుడు, కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ హెచ్ వెంకటేశ్వర్లు 47వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు స్థానిక ప్రభుత్వ విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో కాంగ్రెస్ ఓబీసి సెల్ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్, మహబూబాబాద్ మాజీ జెడ్పీటీసి సభ్యుడు జినాఽరెడ్డి వెంకటేశ్వర్లుతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పేద ప్రజలకు సేవలందిస్తూ తనదైన శైలిలో ప్రజాధరణ పొందుతున్న వెంకటేశ్వర్లు అభినందనీయుడన్నారు. భవిశ్యత్తు_లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌చైర్మన్ జిలకర యాలాద్రి, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సలుగు పూర్ణచందర్, ఓబీసి సెల్ మండల అధ్యక్షుడు వరిపల్లి పూర్ణచందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తుళ్ల ప్రణయ్, గ్రామ అధ్యక్షుడు పల్లె యాకయ్యగౌడ్, పయ్యావుల భిక్షం, ఆకులకొమురయ్య, పులి శ్రీను పాల్గొన్నారు.

## రమేష్‌ను కఠినంగా శిక్షించాలి

*కేసముద్రం (ఇనుగుర్తి), డిసెంబర్ 31, ప్రభాతవార్త*



హరిహర సుతుడు అయ్యప్ప స్వామి జన్మ వృత్తాంతంపై అనుచిత వ్యాఖ్యలతో హేళన చేసిన బైరి రమేష్‌ను చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని ఇనుగుర్తి మండలానికి చెందిన అయ్యప్పదీక్షా స్వాములు డిమాండ్ చేసారు. ఈమేరకు ఇనుగుర్తి అంబేద్కర్ సెంటర్‌లో అయ్యప్పస్వాములు శనివారం ధర్నా నిర్వహించారు. బస్సులను నిలిపి నిరసన తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే అయ్యప్పస్వామిని ఎంతో భక్తి శ్రద్దలతో పూజించి పవిత్ర శబరి క్షేత్రంలో మకరజ్యోతి దర్శనం చేసుకొని దీక్షలు విరమిస్తారని అన్నారు. హిందూ మతాన్ని కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య, పెద్ద వెంకటేశ్వర్లు, అశోక్, శ్రీరాం, చందర్, వీరేష్‌లతో పాటు పలువురు మాలధారణ స్వాములు పాల్గొన్నారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసారు.

## డిండి ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

### సర్పంచి మేకల సాయమ్మకాశన్న

*డిండి, డిసెంబర్ 31 ప్రభాతవార్త*



డిండి ప్రజలందరికీ నూతన సంవత్సర-2023 శుభాకాంక్షలు తెలిపిన డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న. ఈసందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలన్నారు. 2023 కొత్త సంవత్సర వేళ సరికొత్త ప్రణాళికలతో మరింత ముందుకు వెళ్లి విజయం సాధించాలని, అనుకున్న పనులు సంకల్పశక్తితో సాధించాలని కోరారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే గత చేదు అనుభవాలను ఎప్పటికీ గుర్తు చేసుకోకూడదని కేవలం భవిష్యత్తు ప్రణాళిక పై దృష్టి సారిస్తే అందరూ తప్పకుండా విజయం సాధిస్తారన్నారు. అలాగే ఈ నూతన సంవత్సరం వేళ ప్రతి కుటుంబంలో ఆనందం, సంతోషం వెల్లి విరియాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రజలు,రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని, నియోజకవర్గం, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు,నిరుద్యోగులు పరీక్షల్లో విజయం సాధించి జీవితంలో రాణించాలని,తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

## గుర్తింపుకార్డుల కొరకు పేర్లు నమోదు చేసుకోవాలి

*కేసముద్రం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

మండలంలో పని చేస్తున్న భవన నిర్మాణ రంగ కార్మికులు కార్మికశాఖలో తమ పేర్లు నమోదు చేసుకొని గుర్తింపు కార్డులు పొందాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ముల్క మురళి కోరారు. కార్మికశాఖ ద్వారా అమలు చేస్తున్న పలు సంక్షేమపథకాలలో లబ్ది పొందేందుకు ఈ గుర్తింపు కార్డులు ఉపయోగపడతాయన్నారు. కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం, వివిధ సందర్భాలలో ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందవచ్చన్నారు.

## కుల గణనతోనే సామాజిక న్యాయం

*కేసముద్రం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*




దేశంలో కుల గణన తోనే బిసిలకు సామాజిక న్యాయం చేకూరుతుందని సామాజికవేత్త డాక్టర్ పి.అశోక్ అన్నారు. జనాభా గణన సెన్సస్‌లో బిసిల అంశాన్ని చేర్చాలని డిమాండ్ చేస్తూ ప్రధానమంత్రికి కోటి ఉత్తరాల ఉద్యమ కార్యక్రమంలో భాగంగా శనివారం కేసముద్రం మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బిసిల లెక్క తేలితేనే రాజ్యాంగపరంగా అందాల్సిన హక్కులు అందుతాయన్నారు. సెన్సస్‌లో బిసిల కుల గణన అంశంపై సంఘటితంగా పోరాడాలన్నారు. ఇందు కొరకు బిసి సమాజిక వర్గాలన్నీ ఏకం కావాలన్నారు. బిసిల కుల గణన చేపట్టని తీరుకు జాతీయ జనాభా గణన కార్య క్రమానికి బిసిలందరూ సహాయనిరాకరణ చేపడతామన్నారు. ఇవే అంశాలను పోస్టు కార్డులపై రాసి ప్రధాన మంత్రికి పోస్టు చేసారు. కార్యక్రమంలో వివిధ బిసి సంఘాల నాయకులు చాగంటి కిషన్, ల్లం వెంకన్న, మాద కొమురయ్య, సామల మల్లేష్, శ్రీనివాస్, అలీ, వెంకన్న, ప్రసాదరావు, రామయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్ నాయకుల అరెస్టు

*కేసముద్రం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా మండలానికి చెందిన యూత్ కాంగ్రెస్‌నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసారు. ప్రగతిభవన్ ముట్టడికి ఇక్కడి నుండి తరలి వెళ్లకుండా శనివారం తెల్లవారు జామున్నే పోలీసులు యూత్ నాయకులను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత స్వంత పూచికత్తుపై విడుదల చేసారు. అరెస్టయిన వారిలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ ముజీబ్‌అక్తర్‌తో పాటు స్థానిక నాయకులు కోదండపాణి, ఎండి సమీర్, బానోతు రాకేష్‌లు ఉన్నారు.

## తవిడబోయిన సోమయ్యకు ఘననివాళులు

*డిసెంబర్ 31 ప్రభాతవార్త*



దేవాదాయశాఖలో నిజామాబాద్‌లో అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తూ ఆకస్మికంగా మృతిచెందిన తవిడబోయిన సోమయ్యకు శనివారం టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఘనంగా నివాళులరి ్పంచారు. ఈమేరకు మండలంలోని ఈదులూరులో జరిగిన ఈ కార్యక్రమంలో సోమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, పందెనపల్లి సర్పంచి సీతారాములు, ఈదులూరు ఎంపిటిసి తవిడబోయిన భవానీనర్సింహ, నాయకులు ఎర్రమాద సుధాకర్‌రెడ్డి, దండెంపల్లి ఉపేందర్, నల్లకుంటబోట్ల ఉపసర్పంచి యం.డి.యూసూఫ్, వంటెపాక సతీష్, నక్షత్రం, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో అయ్యప్ప స్వాముల నిరసన

*గూడూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



నాస్తిక సంఘం నాయకుడి పేరుతో బైరి రమేష్ అయ్యప్ప స్వాములను, హిందూ దేవతలను కించ పరచే విధంగా వ్యాఖ్యానలు చేయడాన్ని ఖండిస్తూ మండలానికి చెందిన అయ్యప్ప దీక్షా స్వాములు శనివారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు గురుస్వామి పానుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్షా స్వాములు పట్టణంలో ప్రదర్శన నిర్వహించి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం గూడూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. హిందూ దేవతలను కించ పరుస్తూ మాట్లాడిన బైరు రమేష్‌ను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. అతతనిపై గూడూరు పోలీస్‌స్టేషన్‌లో కూడా కేసు నమోదు చేయాలని కోరారు. ఇకముందు ఎవరైనా సరే హిందూ దేవతలను, భక్తులను కించ పరిచే విధంగా మాట్లాడినా, వ్యవహరించినా వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేసారు.

## ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి

*గూడూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



మండలంలో రెండు మాసాల పాటు నిర్వహించిన నూతన ఓటర్ల నమోదు ప్ర క్రియకు సంబంధించి మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని మహబూబాబాద్ ఆర్డీఓ కొమురయ్య బిఎల్ఓలను ఆదేశించారు. గూడూరు తహసిల్ కార్యాలయంలో శనివారం మండలంలోని బిఎల్ఓలతో నిర్వహించిన సమావేశంలో వారు చేపట్టిన ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. వచ్చే ఓటరు దినోత్సవం నాటికల్లా ఈ ప్రక్రియను పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని కోరారు. ఓటర్ల జాబితాలో వికలాంగులను కూడా గుర్తించి నమోదు చేయాలని సూచించారు. 2024 జనవరి నాటికల్లా ఓటు హక్కు వయసు వచ్చే యువకుల నుండి కూడా ధరఖాస్తులు తీసుకొని భద్రపరచాలని ఆర్డీఓ ఈ సందర్భంగా బిఎల్ఓలను కోరారు. తొలగింపులు, నమోదులు, ఆధార్ సీడింగ్ చేసిన తీరును పరిశీలించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ అశోక్‌కుమార్‌తో పాటు సూపర్‌వైజర్లు, బిఎల్ఓలు పాల్గొన్నారు

# రానున్నది బహుజనుల రాజ్యమే

**బిసిల కుల గుణన చేపట్టాలి**

**బిసిలకు 52 శాతం రిజర్వేషన్ కల్పించాలి**

**ములుగులో గిరిజన యూనివర్శిటీ ప్రారంభించాలి**

**తెలంగాణ రాష్ట్ర జాక్ చైర్మన్ కోళ్ల జనార్ధన్ గౌడ్**

**బిఎస్పి ములుగు జిల్లా అధ్యక్షులు బొట్ల కార్తీక్**

*ములుగు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :*

బీసీలు, దళిత బహుజనులు ఐక్యతతో ఉండాలని తెలంగాణ రాష్ట్ర జాక్ చైర్మన్ కోళ్ల జనార్దన్ గౌడ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద బహుజన్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు బొట్ల కార్తీక్ ఆధ్వర్యంలో బిసిలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్‌లు 52 శాతం పెంచాలని, బీసీ ల కుల గణన చేయాలని, జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్శిటీ ప్రారంభించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర జాక్ చైర్మన్ కోళ్ల జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ బీసీల పక్షాన పోరాడుతున్న ఏకైక పార్టీ బిఎస్పి మాత్రమే అన్నారు. మండల కమీషన్ వేసి బీసీలకు రిజర్వేషన్లు కావాలని కొట్లాడి బీసీలకు రిజర్వేషన్‌లు సాధించిన మాన్యవార్ కాన్షిరామ్ నేడు మళ్లీ అదే పార్టీ నేడు బీసీల గురించి మాట్లాడుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను అణచివేస్తున్నారని, ఇకనైన మెల్కొని బిఎస్పి ద్వారా రాజ్యాధికారాన్ని సాధించుకుందామని ఆయన పేర్కొన్నారు. ఆదివాసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు పొదెం క్రిష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పార్లమెంట్ లో జరిగిన యూనివర్శిటీ గురించి గళమెత్తిన బిఎస్పి రాజ్యసభ సభ్యుడు రాంజీ గౌతమ్ కు ఆదివాసీ గిరిజన సమాజం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సిపిఐ ములుగు జిల్లా ప్రధానకార్యదర్శి జంపాల రవీందర్ మద్దతు తెలిపారు. బిఎస్పి జిల్లా ఇంచార్జ్ శనిగరపు నరేష్ మాట్లాడుతూ 1931 లో చేపట్టిన కుల గణన ప్రకారమే నేడు రాజ్యాంగం వల్ల హక్కులు వస్తున్నాయని, బీసీల జనగణన చేయకుండా, బీసీ లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించ కుండా, బిజెపి, కాంగ్రేస్ లు గత 75 సంవత్సరాల నుండి ఎని ్నకల బీసీ జన గణన చేస్తామని, బీసీల రిజర్వేషన్లు కలి ్పంచాలని అబద్దాలు చెప్పి అధికారం వచ్చాక తీరని ద్రోహం చేస్తున్నారని అన్నారు. నాడు అంబేద ్కర్ పోరాటం వలన కాళేల్కర్ కమీషన్ ఏర్పడిందని నాడు కాన్షీరాం 46 రోజుల పార్లమెంట్ బయట పోరాటం వలన మండల్ కమీషన్‌ను జనతా ప్రభుత ్వం బిల్లు అమలు చేసారని తెలిపారు. కాగా నాయకులు భూక్య దేవ్‌సింగ్ , బండి నర్సయ్య, సారంగపాణి, సరోజన, పోరిక రాహుల్ లు మద్ధతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు అన్నం మోహన్ కుమార్, జిల్లా కోశాధికారి మహేష్, సురేష్; జిల్లా సభ్యులు కలువల నరేష్



## ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

**ధాన్యం నాణ్యతాయుతంగా ఉండాలి**

**రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**రైస్ మిల్లులో ఎలాంటి అవకతవకలు జరుగరాదు**

**ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య**

*ములుగు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :*

ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ వై.వి గణేష్ తో కలిసి సంబంధిత అధికారులతో సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు జనవరి 20 వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు 60 వేల మెట్రిక్ టను ్నల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఇంకా రావాల్సి న వరి ధాన్యం సుమారుగా జిల్లాలో 30 వేల నుండి 40 వేల మెట్రిక్ టన్నులు రావచ్చునని ఆయన తెలిపారు. పిపిసి సెంటర్లలో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మిల్లర్లు ఓపిఎంఎస్ చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. రైతుల వివరాలు వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లయితే త్వరగా డబ్బులు వారి ఖాతాలో పడతాయని పేర్కొన్నారు. రైతులు ధాన్యం ఆరబెట్టుకొని చెత్త, తాలు లేకుండా శుభ్రమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ఎలాంటి ఆందోళనకు గురికావాల్సి న అవసరం లేదని, ప్రభుత్వ ఆదేశాల మేరకు పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని కలెక్టర్ వివరించారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లు నిర్లక్ష్యం వహించిన, రైతులకు ఇబ్బందులు కలిగించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట్ల భవిష్యత్తు లో సెంటర్ రద్దు చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు పై అపోహలు కలుగకుండా రైతులకు భరోసా కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా నాణ్యత ప్రమాణాలను ధృవీకరించిన తరువాతనే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, రైస్ మిల్లులో ఎలాంటి అవకతవకలు జరుగకుండా సిబ్బందిని నియమించి ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సెల్ కాన్ఫరెన్స్‌లో డిఆర్‌డిఓ నాగ పద్మజ, డిసిఎస్‌ఓ అరవింద్ రెడ్డి, డిఎం రాములు, డిసిఓ సర్దార్ సింగ్, జిసిసి మేనేజర్ ప్రతాప రెడ్డి, పీఏసీఎస్ సీఈవోలు, ఐకెపి, ఎపిఎంలు, జిసిసి ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.





## బిల్ట్‌లో పదవీ విరమణ పొందిన కార్మికులు

**కార్మికులను సన్మానించిన మజ్దూర్ సంఘ్**

*మంగపేట డిశంబర్31, ప్రభాతవార్త*

మంగపేట మండలంలోని కమలాపురం బిల్ట్ కర్మాగారంలో పర్మినెంట్ కార్మికులుగా పని చేస్తూ శనివారం పదవీ విరమణ పొందిన కార్మికులకు బిల్ట్ లోపల గేట్ వద్ద , టైం ఆఫీస్ ఆవరణలో బిఎంఎస్ నాయకుడు రామిడి సురేష్ ఆధ్వర్యంలో శనివారం బీఎంఎస్ యూనియన్ జనరల్ సెక్రేటరీ పాకనాటి వెంకట్‌రెడ్డితో పాటు మరో 6గురు కార్మికులను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు.

ఈసందర్భంగా రామిడి సురేష్ మాట్లాడుతూ గత 30సంవత్సరాలుగా మాతో కలిసి పని చేసి మాకు మార్గదర్శంగా ఉన్న తోటి కార్మికులు పదవీ విరమణ పొందడం చాలా బాధకరమన్నారు. బిల్ట్ కర్మాగారం మూత పడటం, నడవక పోవడం బాధకర విషయమైనప్పటికీ పదవీ విరమణ పొందిన కార్మికులు ఆయురారోగ్యాలతో జీవితం సాగించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రిటైర్‌మెంట్ కార్మికులకు భారతీయ మద్దూర్ సంఘ్ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. బీఎంఎస్ సీనియర్ నాయకుడు పాకనాటి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ 38సంవత్సరాలుగా బిల్ట్ కర్మాగారంలో అనుబంధం ఉందని క్యాజువల్ లేబర్‌గా ప్రారంభమైన నాజీవితం ఈరోజు పదవీ విరమణ జరిగిందని బీఎంఎస్ సభ్యునిగా ప్రారంభమైన నాజీవితం ఎన్నో పదవులు అ నుభవించానని బీఎంఎస్ కుటుంబ సభ్యులతో పాటు కార్మికులందరూ తనకు సహకరించారని పదవీ విరమణ పొందినప్పటికీ కార్మికుల పక్షాన ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బోనగిరి యాదగిరి, ఎన్.సిద్ధిరెడ్డి, కె.బుచ్చిరెడ్డి, కె.ప్రభాకర్‌రెడ్డి. పీ.నర్సయ్య, జీ.ఆనందం , మీనుగు రాములు, సుదర్శన్, చిందం శ్రీనివాస్ , గుర్రం శ్రీనివాస్, పీ.వెంకటేశ్వర్లు, కే.బాస్కర్, రమణ మూర్తి, నందమూరి రాజయ్య, గుండు సుధాకర్, తేజమ్మ పాల్గొన్నారు.





## శ్రీసోమేశ్వర స్వామికి బంగారు కిరీటాన్ని బహుకరించిన భక్తుడు

*పాలకుర్తి, డిసెంబరు31 ప్రభాతవార్త :*

పాలకుర్తిలోని స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వామివారికి రూ.6.50లక్షల విలువైన పదితులాల బంగారు



కిరీటాన్ని శనివారం సూర్యాపేట వాస్తవ్యులు కీసర వెంకటేశ్వర్‌రెడ్డి-విజయశ్రీ దంపతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నందూరి రజనీకుమారి, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పరామర్శించిన సాకటి దశరథ్

*నేరడిగొండ, ప్రభాతవార్త:*

మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, తండ్రి రిటైర్డ్ టీచర్ గడ్డం భూమారెడ్డి ఇటీవలి కాలంలో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మరణానికి గల కారణాలు అడిగి తెలుసుకొని వారికి భరోసా కల్పించారు. వారితో పాటు గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తొడసం శంకర్, మండల ప్రధాన కార్యదర్శులు సబ్లే సంతోష్, సోలంకి ప్రశాంత్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చొక్కపెల్లి రాములు, పట్టణ అధ్యక్షులు రాథోడ్ రాజశేఖర్, దళిత మోర్చా మండల అధ్యక్షులు ధర్మపురి రాగవులు, ఓబీసీ మోర్చా మండల కార్యదర్శి బాక్రే శేఖర్, పట్టేపు మహేందర్, మోహన్‌రెడ్డి, అశోక్, సిర రమణ పాల్గొన్నారు.

## పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలి

*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*

తల్లిండ్రులు పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ సింగ్ తిలావత్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించి విద్యార్థులకు పోషకాహారం, పదార్థాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో పోషకాహారం లోపంతో రక్త హీనత కలిగి అనర్థాలు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం ఆరోగ్యవంతమైన ఆహారం, విజ్ఞానం అనే అంశంపై పిల్లల తయారు చేసిన పోషకాహార ప్రదర్శన జరిపి వివరించారు. ఇందులో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ మండల నాయకులను శనివారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. పోలీసు నియామకాల అవకతవకలపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు శివసేనారెడ్డి ప్రగతి భవన్ ముట్టడిపై ఇచ్చిన పిలుపు మేరకు పోలీసులు ముందస్తు అరెస్ట్‌లు నిర్వహించారు. ఈమేరకు కాంగ్రెస్ నాయకులు సోమాసే వెంకట్‌రావు, గాయక్‌వాడ్ భగవాన్, సోన్ కాంబ్లే, జితేందర్, గైక్వాడ్ అజయ్‌లను ముందస్తు అరెస్ట్ చేసినట్లు వారు తెలిపారు.

## రమేష్‌ను కఠినంగా శిక్షించాలి

*కేసముద్రం (ఇనుగుర్తి), డిసెంబర్ 31, ప్రభాతవార్త*

హరిహర సుతుడు అయ్యప్పస్వామి జన్మ వృత్తాంతంపై అనుచిత వ్యాఖ్యలతో హేళన చేసిన బైరి రమేష్‌ను చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని ఇనుగుర్తి మండలానికి చెందిన అయ్యప్పదీక్షా స్వాములు డిమాండ్ చేసారు. ఈమేరకు ఇనుగుర్తి అంబేడ్కర్ సెంటర్‌లో అయ్యప్పస్వాములు శనివారం ధర్నా నిర్వహించారు. బస్సులను నిలిపి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య, పెద్ద వెంకటేశ్వర్లు, అశోక్, శ్రీరాం, చందర్, వీరేష్‌లతో పాటు పలువురు మాలధారణ స్వాములు పాల్గొన్నారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసారు.

# యూత్ కాంగ్రెస్ నాయకుల అరెస్టు

**కేసముద్రం, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా మండలానికి చెందిన యూత్ కాంగ్రెస్‌నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసారు. ప్రగతిభవన్ ముట్టడికి ఇక్కడి నుండి తరలి వెళ్లకుండా శనివారం తెల్లవారు జామున్నే పోలీసులు యూత్ నాయకులను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత స్వంత పూచికత్తుపై విడుదల చేసారు. అరెస్టయిన వారిలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ ముజీబ్‌అక్తర్‌తో పాటు స్థానిక నాయకులు కోదండపాణి, ఎండి సమీర్, బానోతు రాకేష్‌లు ఉన్నారు.



## కాంగ్రెస్‌నాయకుల ముందస్తు అరెస్టు

**జనగామ టౌన్, డిసెంబరు31 ప్రభాతవార్త :**

పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డుచేసిన తప్పులకు నిరసనగా యూత్‌కాంగ్రెస్‌నాయకులు ఇచ్చిన ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం నుంచే జనగామ కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు గాదెపాక రాంచందర్, రామగళ్ల విజయ్, బాల్దె ఆంజనేయులు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు అభిగౌడ్, నియోజకవర్గ సోషల్‌మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, చింతకింది నరేష్, సౌడ మహేష్, మాదూరి రాజు, పులిగిల్ల శివ, బేజాడి హరీష్ తదితరులు ఉన్నారు.

**– పాలకుర్తిలో..:**

రాష్ట్రంలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగ నోటిఫికేషన్‌లో జరుగుతున్న అవకతవకలపై తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి పిలుపు మేరకు ఛలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా యువజన కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కమ్మగాని మహేష్, మండల నాయకులు బైరు భార్గవ్, యువజన కాంగ్రెస్ మండలనాయకులు కమ్మగాని శ్రావణ్‌కుమార్, జీడి నాగరాజు ఉన్నారు.

**–రఘునాథపల్లిలో..:**

పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చేసిన తప్పులకు నిరసనగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్‌నాయకులు ఇచ్చిన పిలుపుమేరకు ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌కు వెళ్లకుండా శనివారం వేకువజామున నుంచే పోలీసులు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయినవారిలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు పేర్నిరవి, గుగులోతు కొమురెల్లి, కావటి భాస్కర్, యూత్‌కాంగ్రెస్ నాయకులు గడెం శరత్, మేకల విశాల్, శాగ నితిన్ ఉన్నారు. కాగా, అరెస్టు అయినవారిలో బీఆర్‌ఎస్‌పార్టీకి చెందిన పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మూడు ధర్మ ఉండడం కొసమెరుపు.

**–దేవరుప్పులలో..:**

ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం నుంచే దేవరుప్పుల కాంగ్రెస్‌పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయినవారిలో మండలపార్టీ అధ్యక్షులు పెద్దికృష్ణమూర్తి, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు బోనగిరి యాకస్వామి, కామా రెడ్డి గూడెం, ఎంపీటీసీ ఎండి.జాకీర్, మండల మాజీ అధ్యక్షులు సురేష్‌బాబు, గ్రామపార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య, భూక్య మల్లేశ్, కామారెడ్డిగూడెం గ్రామపార్టీ అధ్యక్షులు పులిపంపుల భాస్కర్, యూత్‌నాయకులు ఉన్నారు.



# జిల్లా వ్యాప్తంగా అయ్యప్పస్వాముల నిరసనలు

**- ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు**

**- బైరినరేష్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

కారణజన్ముడు అయినటువంటి అయ్యప్పస్వామి వారి జన్మ రహస్యాన్ని వెక్కిలిచేష్టలతో అసభ్యకరమైన పదజాలాలతో వివరిస్తూ నాస్తికున్ని అని చెప్పుకుంటూ తిరుగుతున్న బైరినరేష్‌ను చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జనగామ జిల్లాకేంద్రంలో శనివారం రైల్వేస్టేషన్‌నుంచి జనగామ చౌరస్తా వరకు భారీ ఎత్తున అయ్యప్పస్వాములు బీజేపీ నాయకులు, ప్రజలు పెద్దఎత్తున హాజరై ధర్నాచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా హిందువులను దేవుళ్లను కించపరిచినట్లు మాట్లాడుతున్నవారిపై చర్యలు తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తుండడం బాధాకరమన్నారు. బైరి నరేష్ అనేవాడు ఒక బైరిగి, మూర్ఖుడని, నాస్తికుడని అయ్యప్ప జననంపై అనుఛిత వ్యాఖ్యలు చేసిన అతనిపై పీడీయాక్టు నమోదు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, కౌన్సిలర్ హరిశ్చంద్రగుప్తా, జనగామ అయ్యప్పస్వామి దేవాలయం చైర్మన్ రామిని శ్రీనివాస్, దేవాలయ ప్రధాన అర్చకులు కాసోజు రాజేశ్వరచార్యులు, బిజ్జాల నవీన్‌కుమార్ గుప్తా, పజ్జూరి లక్ష్మీనర్సయ్య, కొత్తపల్లి బాలు, వీఆర్వో రాజయ్య, తడకమల్ల నరసింహారావు, హిందూవాహిని రాజు, మామిడాల రాజు, కారంపూడి సతీష్,రంగ నరసింహారావు, గుజ్జుల రామ్మోహన్, కేమిడి రమేష్, మంతెన ప్రభాకర్, బాల్దె బాలయ్య, పడితేరాజు సమస్త అయ్యప్ప భక్తులు అయ్యప్ప స్వాములు హిందూ వాహిని మిత్రులు పాల్గొన్నారు.

**–అయ్యప్పస్వాముల రాస్తారోకో..:**

**–స్టేషన్‌ఘన్‌పూర్..:** హిందూ సాంప్రదాయాలను, పద్ధతులను హిందూ మతాన్ని, అయ్యప్పస్వామి పుట్టుకను కించపరుస్తూ మాట్లాడిన బైరి నరేష్ అనే వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ స్థానిక చత్రపతి శివాజీ విగ్రహం వద్ద భజరంగ్‌దళ్, విశ్వహిందూపరిషత్, అయ్యప్పసేవాసమితి అఖిలభారతీయ అయ్యప్ప ప్రచార సభ వారి ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో అయ్యప్ప శరణు ఘోషతో హిందూ సోదరులు, హిందూ భక్తులు అందరు అయ్యప్ప భక్తులతో కలిసి అయ్యప్ప స్వాములు ధర్నా, రస్తారోకో కార్యక్రమం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో సనాతన హిందూధర్మం వెలిసిందని తెలిపారు. హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా హిందువులను దేవుళ్లను కించపరిచినట్లు మాట్లాడుతున్నవారిపై చర్యలు తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తుండడం బాధాకరమన్నారు. బైరి నరేష్ అనేవాడు ఒక బైరిగి, మూర్ఖుడని, నాస్తికుడని అయ్యప్ప జననంపై అనుఛిత వ్యాఖ్యలు చేసిన అతనిపై పీడీయాక్టు నమోదు చేయాలని డిమాండ్‌చేశారు. అదేవిధంగా సభలో నరేష్ అనుచితంగా మాట్లాడుతుంటే వేదికపై కూర్చొని నవ్వుతున్న వారిపై కూడా చట్టపర చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. రాస్తారోకోతో భారీగా వాహనాలు నిలిచిపో యాయి. సీఐ రాఘవేందర్ పోలీసు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుక ఉని వారితో మాట్లాడి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేశారు. కార్యక్ర ̃మంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు కూరోజు సదానందచారి, ప్రధాన కార్యదర్శి కత్తి శ్రీనివాస్, అందె వేణు, ఇనుగాల గణేష్‌రెడ్డి, గుర్రపు అరవింద్, అయ్యప్ప ప్రచారసభ జిల్లా అధ్యక్షులు వీరయ్య, రాష్ట్ర ఈసీ మెంబర్ ఇనుగాల యుగంధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెసరు సారయ్య, రడపాక ప్రదీప్, రంజిత్, వేణుగోపాల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**– పాలకుర్తిలో..:**

హిందూవుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై చట్టరిత్యా చర్యలు తీసుకుని పీడీయాక్టు నమోదు చేయాలని శనివారం మండలకేంద్రంలో అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సేవాసమితి గౌరవ అధ్యక్షుడు దేవగిరి రామన్న మాట్లాడుతూ హిందూవుల మనోభావాలను దెబ్బతీసేలా ఎవరూ ఇలాంటి ప్రయత్నాలు చేసినా వారికి తగిన గుణపాఠం చెప్పాలని, సనాతన ధర్మాన్ని కాపాడాలన్నారు. హిందువుల జోలికి వస్తే ఇకపై తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో వేణుగోపాల్, సునీల్‌శర్మ, రెపాల అశోక్, కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్, సోమేశ్వర చంద్రశేఖర్, రమేష్, సారంగపాణి, కాటబత్తిని రమేష్, అనిలన, మహేష్, ఉదయ్, నగేష్, ఉపేందర్, మల్లేశ్, హరీష్, సోమసత్తి, రమేష్, ప్రశాంత్, మహేష్, శ్రవణ్, నిఖిల్, సాగర్, మధు తదితరులు పాల్గొన్నారు.

**– జఫర్‌గడ్‌లో..:**

అయ్యప్పస్వామి హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అయ్యప్ప స్వాములు డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలో అయ్యప్పస్వాముల భక్తిమండలి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నరేష్‌పై పీడీయాక్టు నమోదు చేయాలని డిమాండ్‌చేశారు. హిందూ దేవుళ్లపై అనుచితవ్యాఖ్య చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని దీని యెడల అయ్యప్పస్వామి ఆధ్వర్యంలో హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామకృష్ణ గురుస్వామి, సారయ్య, కొత్వాల కుమార్ గురుస్వామి, ఎంపీటీసీ జ్యోతి రజిత యాకయ్య, సింగారపు రమేష్, యుగంధర్ గుప్తా, సాంబరాజు అజయ్ మణి, రమేష్ పాల్గొన్నారు.

**–కొడకండ్లలో..:**

బైరు నరేష్ అనే వ్యక్తి అయ్యప్పస్వామిని కించపరిచే విధంగా మాట్లాడుతూ అయ్యప్పస్వామి జన్మరహస్యం గురించి అసభ్యకరంగా వ్యంగ్యంగా అపహాస్యం చేస్తూ మాట్లాడినందున దానిని ఖండిస్తు బైరి నరేష్‌మీద పోలీస్‌స్టేషన్‌లో మండల అయ్యప్పసేవాసమితి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేస్తూ అతనిపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గురుస్వాములు మేటి రాములు, శ్రీపాద ఆంజనేయులు, మెరుగు సోమేశ్వర్, ఐడియా శ్రీనుస్వామి, మామిడి మల్లయ్య, స్వాములు దూలం సతీష్, బుసాని సతీష్, మార్గం వంశీ, శివరాత్రి వెంకట్, రాష్ట్ర ఈజీఎస్ కమిటీ డైరెక్టర్ అందె యాకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము, మియ్య అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.



## బచ్చన్నపేట పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీచేసిన ఏసీపీ

**బచ్చన్నపేట, డిసెంబరు31 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శనివారం జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. స్టేషన్‌లోని రిజిష్టర్లను కేసుల వివరాలను, ఎఫ్ఐఆర్ వివరాలను ఎస్ఐ నవీన్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పెరేడ్ పరిసర ప్రాంతాలు ఆహ్లాదకరంగా ఉండడంతో ఆయన వాటిని చూసి సంతోషం వ్యక్తం చేశారు. మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. రాత్రి 12గంటల వరకు ఇళ్ల వద్దనే సంబరాలు జరుపుకోవాలని రోడ్ల మీదకు వచ్చి ఇతరులకు ఇబ్బందులు కలిగించేలా ప్రవర్తిస్తే కేసులు తప్పవన్నారు. కొత్త ఏడాదిలో సీపీ ఆదేశాల ప్రకారం రోడ్లపై నెంబర్‌ప్లేట్‌లేని వాహనాలు తిరగకూడదని, ధర్నాలు, రాస్తారోకోలు అనుమతులు లేనిది చేయరాదని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా నలుగురు పోలీసులకు రివార్డులను అందచేశారు. ఏసీపీ ద్వారా రివార్డులు పొందిన వారిలో బి.రాజు, భానుచందర్, జమాలోద్దీన్, విద్యాలక్ష్మీరెడ్డి, ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ఐ సృజన్‌కుమార్, కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## బయ్యారం వాసి కేస సందీప్‌కు జాతీయ ఫోటోగ్రాఫీలో 2వ స్థానం

**బయ్యారం డిసెంబరు 31 (ప్రభాతవార్త):**

జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అరకులో జరిగిన ఫోటోగ్రఫీ పోటీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా బయ్యారం మండలకు చెందిన ఫోటోగ్రాఫర్ కేస సందీప్ యాదవ్ తన ప్రతిభను ప్రదర్శించి రెండవ స్థానంను దక్కించు కున్నాడు. ఏపిఓపో ఖమ్మం ఫోటో ఆర్ట్స్ అద్వర్యంలో పదవ జాతీయస్థాయి వర్క్ షాపు ఈ నెల 27నుండి 30వ తేదీ వరకు ఏపిలోని అరకువ్యాలీ లో జరిగింది. ఈ సందర్బంగా వర్క్ షాప్ లో బాగంగా జాతీయ స్థాయి ఫోటో కాంపిటేషన్ నిర్వహించారు. ఐదు బాగాలుగా విభజించారు. ఈ పోటిల్లో ఆర్టిస్టిక్ పోర్ట్రేచర్ విభాగంలో బయ్యారంకు చెందిన కేస సందీప్ తన ఫోటో గ్రఫీ ప్రతిభను చూపించడంతో ఉత్తమప్రదర్శనతో రెండవ స్థానంలో నిలిచాడు. ఇందులో తన ప్రతిభను కనపర్చి రెండవ స్థానం దక్కించుకున్న సందీప్ తెలంగాణ ఫోటోగ్రఫీ అకాడమి సెక్రటరీవిశ్వ ధరరెడ్డి, కేపిఓ చైర్మన్ రావుల సునీత, ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమీ సెక్రటరీ నాగరాజు, దేవరప్రహుఖ ఫ్యాకీల్టీబండి రమణ, ప్రముఖ ప్యాషన్ ఫోటో గ్రఫీ అగర్వాల్ చేతులమీదుగా ప్రశంసా పత్రమును అందుకు న్నాడు. పోటో గ్రఫీలో తన ప్రతిభను కనపర్చిజాతీయ స్థాయిలో రెంవ స్థానంను దక్కించుకున్న సందీప్‌ను బయ్యారం ఫోటో గ్రాఫిఅసోషి యేషన్, సీనియర్ జర్నలిస్టు మద్దినేని గుట్టయ్య, మహబూబాబాద్ రియల్ స్టుడియో సతీష్, సింగారం రవి వివిధ దినపత్రికల ఫోటో గ్రాఫర్లు శారదా స్టుడియో బ్రదర్స్ పేరడ కృష్ణ, రాజు మురళీ పసులేటి వెంకటేశ్వర్లు తదితరులు బయ్యారం మండల యాదవసంఘ నాయకులు బండారి మల్లయ్య, నద్దునూరి లింగయ్యలతో పాటు పలువురు అభినందించారు.




## విద్యారంగ సమస్యలను గాలికివదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**జఫర్‌గడ్, డిసెంబరు31 (ప్రభాతవార్త) :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను గాలికి వదిలేశాయని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు యాకన్ననాయక్, మండల కార్యదర్శి అర్జున్




అన్నారు. శనివారం మండలకమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ స్వతంత్ర్య ప్రజాస్వామ్యం సోషలిజం జెండాను ఎస్ఎఫ్ఐ నాయకులు ఆవిష్క రించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు విద్యా రంగాన్ని నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యారంగానికి కనీస నిధులు కూడా కేటాయించకుండా కార్పోరేట్ శక్తులకు దేశాన్ని ముట్టచెపుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సహెర, ఆదర్శ్, లావణ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాపోటీల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు31 (ప్రభాతవార్త) :**

మండలంలోని వాగల్లు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జనవరి 12,13,14తేదీలలో నిర్వహించే 15వ రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాపోటీలలో క్రీడాకారులు అధికసంఖ్యలో పాల్గొనాలని జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు స్టేషన్‌ఘన్‌పూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి కోరారు. ఈ మేరకు డివిజన్ కేంద్రంలో శనివారం క్రీడల వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కడియం ఫౌండేషన్ సహకారంతో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆశిస్సులతో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోటకూరి జగదీశ్వర్ యాదవ్, జనగాం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య, జాయింట్ సెక్రటరీ తోటకూరి వెంకటేశ్వర్లు అనుమతితో స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రీడలలో మొదటి బహుమతిగా రూ.ఒకలక్ష, ద్వితీయ బహుమతి యాభైవేల రూపాయలు, కాగా, మూడవ బహుమతి ముప్పైవేలు, నాల్గవ బహుమతి ఇరవై వేలు, ఐదవ బహుమతి పదిహేనువేలు, ఆరవ బహుమతి పదివేల నగదుతోపాటు ట్రోఫీలు అందచేయడం జరుగుతుందని వివరించారు. ఈ పోటీలలో పాల్గొను క్రీడాకారులు 9966868076 / 9701949689, 9010255898, 9963863436, 9966638001 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రజాక్ యాదవ్, స్వాగత్ యూత్ అధ్యక్షులు కూన రాజు, కడియం యువసేన అధ్యక్షులు ఎలమకంటి నాగరాజు, పొన్న రాజేష్, స్వాగత్‌యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్‌ను ఢీకొన్న మోటారు సైకిల్.. వ్యక్తి మృతి

**కొడకండ్ల, డిసెంబరు31 (ప్రభాతవార్త) :**

మండలంలోని గిర్నితండా సమీపంలో శుక్రవారం సాయంత్రం జనగామ–సూర్యాపేట ప్రధాన రహదారిపై ఆగివున్న ట్రాక్టర్ వెనుక భాగంలో మాణిక్యాపురం గ్రామానికి చెందిన రాగం కిష్టయ్య(38) మోటారు సైకిల్‌తో ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. మృతుడు కిష్టయ్యకు భార్య, కుమార్తె, కుమా రుడు ఉన్నారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకు ని పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ కొమురెల్లి తెలిపారు.

## బైక్ దొంగ అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు

**-రూ.2.25లక్షల విలువైన మూడు బైక్‌లు స్వాధీనం**

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు31 (ప్రభాతవార్త) :**

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ఆదర్శనగర్‌కు చెందిన బోయిన వాద రాజు అతని స్నేహితులు శాఖ వంశీ, ఎండి. ఇలియాస్‌లు హైదరాబాద్‌లోని శంషాబాద్ రాజేంద్రనగర్ పరిధిలో బైక్‌లు, సెల్‌ఫోన్‌లు దొంగతనం చేసేవారు. ఈ క్రమంలో వీరు స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూర్, కాజీపేట పరిధిలో మూడు బైక్‌లను దొంగతనం చేయడం జరిగింది. నిందితుల్లో ఒకరైన బోయిన వాద రాజును శనివారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన కేంద్రంలోని రైల్వే అండర్ బ్రిడ్జివద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుకుని రూ. 2.25లక్షల విలువైన మూడు బైకులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఏసీపీ డి.రఘుచందర్ తెలిపారు. దొంగతనానికి పాల్పడిన రాజును అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఏసీపీ తెలిపారు. కార్యక్రమంలో సీఐ ఎ.రాఘవేందర్, ఏఎస్ఐ రవీందర్, కానిస్టేబుల్ రవిప్రసాద్, కుమారస్వామి, గౌస్ పాల్గొన్నారు.



## విద్యుత్‌షాక్‌తో వాటర్‌మెన్ మృతి

**కొడకండ్ల, డిసెంబరు31 (ప్రభాతవార్త) :**

మండలకేంద్రంలో ఎస్సా రెస్సీ కెనాల్‌లో వ్యవసాయ పనుల నిమిత్తం పెట్టుకున్న మోటారు మరమ్మతు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో సున్నపోజు శ్రీను(47) మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడు గ్రామపంచాయతీలో వాటర్‌మెన్‌గా విధులు నిర్వహి స్తున్నాడు. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి.. ఇద్దరికి గాయాలు

**జఫర్‌గడ్, డిసెంబరు31 (ప్రభాతవార్త) :**

మండలంలోని సాగరం క్రాస్‌వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా ఇద్దరు యువకులకు గాయాలు అయ్యాయని ఎస్ఐ బి.మాధవ్‌గౌడ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు... మండలంలోని తిడుగు గ్రామానికిచెందిన గంగాదరి రమేష్(19) తోపాటు జఫర్‌గడ్ మండల కేంద్రానికి చెందిన మరో ఇద్దరు తాటికాయల అభిలాష్, తాటికాయల అచ్యుత్ తిడుగు గ్రామం నుంచి జఫర్‌గడ్‌కు పల్సర్ బైక్‌మీద వస్తుండగా సాగరం క్రాస్ వద్ద ఓవర్‌స్పీడ్‌తో అదుపుతప్పి ముగ్గురు కిందపడి గాయాలు కాగా, స్థానికులు వెంటనే వారిని జఫర్‌గడ్ ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన గంగాధరి రమేష్, తాటికాయల అచ్యుత్‌లను ఎంజీఎంకు తరలిస్తుండగా మార్గమధ్యంలో రమేష్ మృతిచెందాడని, అచ్యుత్‌కు చికిత్స జరుగుతున్నట్లు తెలిపారు. అతని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## టివివి అధ్యక్షుడిగా శీలం ఉమేష్

**గూడూరు, డిసెంబర్ 31, (ప్రభాతవార్త)**

తెలంగాణ వికలాంగుల వేదిక (టివివి) మండలశాఖ అధ్యక్షుడిగా గూడూరుకు చెందిన శీలం ఉమేష్‌ను నియమించారు. ఈమేరకు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు సుతారి రమేష్ శనివారం నియామకపత్రాలు అందజే సారు. వికలాంగుల హక్కులు, సంక్షేమం, వారి అభివృద్ధిపై పోరాటమే లక్ష్యంగా ఏర్పడిన టివివి గూడూరు మండలశాఖకు నూతన కార్యవర్గ నియామకం చేపట్టినట్లు రమేష్ పేర్కొన్నారు. మండలశాఖ ఉపాధ్యక్షుడిగా మండలంలోని గుండెంగా గ్రామానికి చెందిన మాదాసి సుధాకర్ నియమిస్తూ కూడా శనివారం నియామక లేఖలు జారీ చేసారు.

## ఆధునిక పద్ధతులతో వ్యవసాయం లాభదాయకం

**పాలకుర్తి, డిసెంబరు31 (ప్రభాతవార్త) :**

రైతులు ఆధునిక పద్దతులతో వ్యవసాయం చేస్తే లాభదాయకంగా ఉంటుందని ఏడీఏ పరశురాం అన్నారు. శనివారం మండలంలోని ముత్తారం గ్రామంలో రైతు పొడిశెట్టి స్వామి పొలంలో నాటువేసే యంత్రంతో నాటు వేయడంతో నాటువేసే పొలాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యంత్రంతో నాటువేయడం వలన నాటు సులభంగా వేయడంతోపాటు సమయం ఆదా అవుతుందని అన్నారు. రైతులకు ప్రస్తుత కాలంలో కూలీల కొరతతో ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయ యంత్రాన్ని వాడి ఖర్చులు తగ్గించుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సరితకుమారి, రైతులు ఉన్నారు.





# రాష్ట్ర విద్యావైజ్ఞానిక ప్రదర్శనపై సమన్వయ సమావేశం

నిర్మల్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలోని పాలనాధికారి సమావేశ మందిరంలో శనివారంరోజు మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ అలీతో కలిసి రాష్ట్ర విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక రంగాలపై ఆసక్తి, అభిరుచి కలిగించేందుకు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని, మొదటిసారిగా రాష్ట్రస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించడానికి ఎంచుకోవడం, మన జిల్లాకు గర్వకారణం అని తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి ప్రదర్శన నిర్మల్‌లోని కొండాపూర్‌లో గల సేయింట్ థామస్ పాఠశాలలో జనవరి 9 నుంచి 11వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభిస్తారని, ఏర్పాట్లు ఘనంగా చేయాలని ఆయన తెలియజేశారు. 33జిల్లాల నుంచి వచ్చే విద్యార్థులకు గైడ్ టీచర్లకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా, అన్నిశాఖల సమన్వయంతో పనిచేసి, జిల్లాకు మంచిపేరు తేవాలని సూచించారు. ముఖ్యంగా వచ్చిన వారికి వసతి, భోజన సదుపాయం ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, అన్ని సౌకర్యాలతో మంచి వసతి, భోజన సదుపాయం చేయాలని సూచించారు. ప్రదర్శన జరిగే మూడు రోజులు ప్రజాప్రతినిధులు అందరూ అందుబాటులో ఉండి, రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలు, వచ్చిన వారికి వసతి, రవాణా సౌకర్యం వంటివి ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ఈ మూడు రోజులు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్‌శాఖని, అలాగే ఆరోగ్యపరమైన సమస్యల నివారణకు ఆరోగ్యసిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఫైర్ ఇంజన్ అందుబాటులో ఉంచాలని, సంబంధిత శాఖలు తమ తమ ఉత్పత్తులకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటుచేయాలని అన్నిశాఖల వారిని కోరారు. 2 ప్రత్యేక టెలిస్కోపులు ఏర్పాటుచేసి ఉపాధ్యాయులు రాత్రి సమయంలో ఆకాశాన్ని వీక్షించే విధంగా సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఈ మూడు రోజులు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ట్రిపుల్ ఐటీ నుంచి ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ప్రదర్శనల న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మల్‌కు వచ్చిన ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని మూడు రోజులపాటు అన్నిశాఖలు సమన్వ యంతో పనిచేసి విజయవంతం చేయాలని, జిల్లాకు పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యుత్‌శాఖ, రవాణాశాఖ, అగ్నిమాపకశాఖ, ఆరోగ్యశాఖల అధికారులు, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, మండల విద్యాధికారులు, సెక్టోరల్ అధికారులు, విద్యాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికై నిరసన కార్యక్రమాలు

### - టియుడబ్ల్యూజె(ఐజెయు) సభ్యులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని టియుడబ్ల్యూజె(ఐజెయు) జిల్లా అధ్యక్షులు కొండూరి రవీందర్ అన్నారు. శనివారం రోజు నిర్మల్ పట్టణంలోని ఆర్అండ్‌బి విశ్రాంతి భవనంలో జర్నలిస్టులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజెయు జిల్లా అధ్యక్షులు రవీందర్, ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్యలు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని జనవరి 2 సోమవారం రోజున జిల్లాస్థాయి నుంచి మండల స్థాయి వరకు యూనియన్ సభ్యులు, మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట, డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట, అలాగే జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో నిరసన కార్యక్రమాలు తెలిపి ఆయా కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్, కార్యదర్శి సట్ల హన్మాండ్లు, అసోసియేట్ కార్యదర్శి రషీద్ ఆలం, కార్యవర్గ సభ్యులు అమీన్ పటేల్, మోసిన్ బిన్ మహమ్మద్, అబ్దుల్ అజాం, జహీర్ అస్మి, అజాముద్దీన్, శేషగిరి రాజు, భోజన్న పాల్గొన్నారు.



## 2023 కొత్త సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన ఐజెయు అధ్యక్షులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ప్రముఖ ఉర్దూ దినపత్రిక దబాంగ్ సహాఫత్ నూతన సంవత్సరం 2023 క్యాలెండర్‌ను ఆర్అండ్‌బి విశ్రాంతి భవనంలో టియుడబ్ల్యూజె(ఐజెయు) అధ్యక్షులు కొండూరి రవీందర్, ఎడిటర్ రషీద్ ఆలంలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుంచి ఉర్దూ పత్రిక ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. మున్ముందు ప్రజల సమస్యల పరిష్కారంలో ముఖ్యభూమిక పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సట్ల హన్మాండ్లు, కార్యవర్గ సభ్యులు అమీన్ పటేల్, మోసిన్ బిన్ మహమ్మద్, అబ్దుల్ ఆజాం, జహీర్ ఆస్మి, అజాముద్దిన్, శేషగిరి రాజు, భోజన్న, బక్కూరి రవీందర్, కె.వెంకటస్వామి, పాల్గొన్నారు.



## రైతుబంధు వచ్చేలా చర్యలు తీసుకోండి

ముథోల్, ప్రభాతవార్త :

ముథోల్ నియోజకవర్గంలోని కొందరు రైతులకు సాంకేతిక సమస్యల వల్ల రైతుబంధు రావడం లేదని, సమస్యని పరిష్కరించాలని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్‌ను శనివారం కలిసి విన్నవించారు. హైదరాబాద్‌లోని ఆయనను కలిసి రైతుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వం చెరువులు, కాలువలు రోడ్ల అభివృద్ధికి కొంత భూసేకరణ చేయగా సంబంధిత పట్టాలో మిగిలిన భూమికి రైతుబంధు రావడం లేదన్నారు. దీంతో రైతులు పంటపెట్టుబడి సహాయం కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులకు సంబంధిత నివేదిక ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని చీఫ్ సెక్రటరీ హామీనిచ్చారు.



## రేపటి నుంచి నిర్మల్‌లో అష్టాంగ యోగా కార్యక్రమం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని నాయుడివాడలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అష్టాంగ యోగా కార్యక్రమం ఆదివారం నుంచి నిర్వహించనున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. 10 రోజులపాటు ఉదయం, సాయంత్రం రెండున్నర గంటల చొప్పున యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభోత్సవం ఉంటుందన్నారు.

## భీమన్నగుట్ట అన్యాక్రాంతంపై ముదిరాజుల దృష్టి

### - సంఘ భవనానికి 5 ఎకరాలు కేటాయించాలని కలెక్టర్‌కు వినతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సుమారు 1000 ముదిరాజ్ కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ వారికి ఇంతవరకు కమ్యూనిటీ హాల్ కోసం కానీ, భీమన్న, పెద్దమ్మతల్లి దేవాలయాల నిర్మాణానికి అనువైన స్థలం ఉన్నప్పటికీ అది అన్యాక్రాంతం కావడంతో ముదిరాజుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొజ్జ నారాయణ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మన లక్ష్మన్న ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు రొక్కడి గంగన్న, దారవేణి రాము ముదిరాజ్‌లు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు శనివారం రోజు జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను కలిసి గాంధీపార్కులో తమకు 5 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. తాతముత్తాతల నుంచి తాము భీమన్న దుబ్బ పేరుతో ఉన్న ప్రస్తుత గాంధీపార్కులో భీమన్న దేవునితో పాటు పెద్దమ్మతల్లికి పూజలు నిర్వహిస్తామని అన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన జిల్లా కలెక్టర్ ఈ స్థలాన్ని గాంధీ పార్కుకు కేటాయించడంతో తమ దేవున్ని తాము పూజించుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన జిల్లా కలెక్టర్ జగన్‌మోహన్‌కు విజ్ఞప్తి చేయగా నాలుగు గుంటల స్థలాన్ని మాత్రమే గాంధీపార్కు అభివృద్ధి కమిటీతో చర్చించి అందజేయడం జరిగిందన్నారు. సర్వేనంబర్ 346/4లో సుమారు 151 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భీమన్న దుబ్బ ఇప్పటికే అన్యాక్రాంతం కాగా ప్రస్తుతం 20 నుంచి 26 ఎకరాల గాంధీపార్కులో పశ్చిమాన పాల కేంద్రం తో పాటు యోగశాలను ఏర్పాటుచేసుకున్నప్పటికీ ముదిరాజులకు సంబందించిన ఈ స్థలంలో కనీసం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించకపోవడం విద్దూరంగా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణం, కమ్యూనిటీ హాల్ నిర్మాణంకోసం అనుమతించాలని కోరారు. మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్, ఎంపీ సోయంబాపురావు, ఎమ్మెల్సీ తమకు సహకరించాలని, దీనిపై రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టిసారించాలని కోరారు.

**మా భూమి మాకు కావాలి : ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు శివయ్య ముదిరాజ్....**

గాంధీపార్కులో ముదిరాజులకు 5 ఎకరాల స్థలాన్ని కేటాయించి కమ్యూనిటి హాల్ నిర్మాణం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు సలెందర్ శివయ్య ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఇతర సామాజిక వర్గాల ప్రయోజనాలను కాపాడుతున్న ప్రభుత్వం తమకు ఈ భూమిని కేటాయించకపోవడం శోచనీయమని ఆయన అన్నారు. 100 సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో తమ సామాజికవర్గానికి చెందిన భీమన్న దేవుని పండుగను జరుపుకుంటూవస్తున్నారని, ఈ భూమిపూ పూర్తిహక్కు తమకు ఉన్నప్పటికీ ప్రభుత్వం మాత్రం తమకు చెప్పకుండా ఇక్కడ గాంధీపార్కును ఏర్పాటుచేసి ముది రాజులకు తీరని అన్యాయం చేసిందన్నారు. భీమన్న దేవునికి చెందాల్సిన 5 ఎకరాలకు వెంటనే ఇప్పించాలని, లేనియెడల కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనలు చేపడుతామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.



# శ్రీరాం సాగర్ సాగునీరు దిగువ మండలాలకు అందించాలి

## కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి

*మోతె, డిసెంబర్ 31, ప్రభాతవార్త:*

శ్రీరాంసాగర్ సాగు నీరును దిగువ మండలానికి అందించాలనఇ కాంగ్రెస్ పార్టీ కిసానన సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మదుసుదన్‌రెడ్డి తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మోతె మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు సమస్యలు పరిష్కరించి రైతులకు అండగా ఉంటామన్న ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధఱ అందించక రైతుల నడిడ విరుస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో కోట్లు గడించి చివరకు శ్రీరాంసాగర్ వరద నీటిని సైతం దిగువ ప్రాంతాలకు అందించడం లేదన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్ పేరుతో 12 గంటలు మాత్రమే విద్యుత్ అందుతుందన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర అందించాలని డిమాండ్ చేశారు. ఎస్సారెస్పీ సాగునీరు మోతె, నడిగూడెం, మునగాల మండలాలకు అందకుండా నేరుగా విద్యుత్ రాష్ట్ర శాఖ మంత్రి నియోజక వర్గానికి ఎందుకు పోతున్నయన్నారు. కోదాడ ఎమ్మెల్యే నియోజక వర్గంలో రైతు సమస్యలు, ప్రజా సమస్యలు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం శ్రీరాం సాగర్ సాగునీరును దిగవ మండలాలకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోదాడ నియోజకవర్గంలో సాగునీరు అందకపోతే పెద్ద ఎత్తున రైతులతో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



# కొమ్మనమోని రాములు చేసిన సేవలు మరువలేనివి

## బీఆర్ఎస్ నాయకులు హనుమంతు వెంకటేశ్‌గౌడ్

*దేవరకొండ, డిసెంబర్ 31, ప్రభాతవార్త:*

తాపీ కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు, నీఇ సంఘం మాజీ చైర్మన్ కొమ్మన మోని రాములు యాదవ్ కార్మిక సంఘానికి చేసిన సేవలు మరువలేనివని బీఆర్ఎసన రాష్ట్ర నాయకులు, దేవరకొండ మున్సిపాలిటి 9వ వార్డు కౌన్సిలర్ హనుమంతు వెంకటేష్‌గౌడ్ కొనియాడారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా దేవరకొండ కార్మిక సహకార సంఘా నికి అధ్యక్షులుగా పని చేసిన రాములుయాదవ్ కార్మికుల సమస్యల పట్ల నిరంతరం పోరాడిన వ్యక్తి అని, కార్మిక జీవితం, రాజకీయ జీవితంలో నిజా యితీగా కార్మికులకు, ప్రజలకు సేవలు అందించిన వ్యక్తి రాములు అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో అధ్య క్షులు హనుమంతు శ్రీనివాస్ గౌడ్, తాపీ కార్మిక సంఘం అధ్యక్షులు సిరమోని రాములుయాదవ్, ప్రధాన కార్యదరినశ జింకల మదు, నాయకులు పొట్ట రత్నయ్యు తదితరులు పాల్గొన్నారు.



# పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## నాబార్డు సిజిఎం చింతల సుశీల

*కట్టంగూర్, డిసెంబర్ 30 ప్రభాతవార్త*

మహిళలు స్వయం ఉపాధిరంగంలో రాణించాలని అదే విధంగా పుట్టగొడుగుల పెంపకం శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాబార్డ్ సిజిఎం చింతల సుశీల పేర్కొన్నారు. శుక్రవారం కట్టంగూర్ మండలంలోని ఐటిపాముల ఎఫ్‌పిఓలో మహిళలకు పుట్టగొడుగుల పెంపకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాబార్డ్ సిజియం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆమె కోరారు. స్వయం ఉపాధితో మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించి అందరికి ఆదర్శంగా నిలవాలని ఆమె కోరారు. పుట్టగొడుగుల పెంపకంలో పెద్దగా కష్టపడేది ఏమీ లేదని ఉదయం ఒక గంట సాయంత్రం ఒక గంట కష్టపడితే చాలన్నారు. పుట్టగొడుగులు వాడటం వల్ల అధిక పోషకాలు లభిస్తాయన్నారు. ఈ పుట్టగొడుగులు పెంపకం ద్వారా నెలకు రూ.15 నుంచి 20వేల వరకు సంపాదించు కోవచ్చన్నారు. పుట్టగొడుగులను పెంచిన తర్వాత ఎఫ్‌పిఓ ద్వారానే మార్కెటింగ్ చేసుకునే సదుపాయం ఉందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం వారం రోజులు ఉంటుందని ప్రతి ఒక్క మహిళ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆర్టికల్చర్ అధికారి సంగీతలక్ష్మి, నాబార్డ్ డిడిఎం నల్లగొండ వినయ్ కుమార్, నాబార్డ్ డిడిఎం సూర్యా పేట ఎన్.సత్య నారాయణ, హోమ్ సైంటిస్టు కె.వికె గడ్డిపల్లి, సునంది, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి రావుల విద్యాసాగర్, మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస చారి, ఏపీఎం వినోద, ఎఫ్‌పిఓ చైర్మన్ సైదమ్మ, ఐఆర్డీఎస్ రమేష్, సీఈఓ వేణు, డైరెక్టర్లు శేఖర్, అనంతరెడ్డి, శిరీష, రాజు సిబ్బంది పాల్గొన్నారు.





## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన

# జిల్లా అదనపు కలెక్టర్

*డిండి, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

డిండి మండలంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులవద్ద వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు పలు రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఎన్ని క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారు, రైతులకు ఎంతమేర చెల్లించారన్న విషయాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ వెంట డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాలశాఖ డిఎం నాగేశ్వరరావు, డిసిఓ వై.రాజేందర్‌రెడ్డి, మానిటరింగ్ ఆఫీసర్ ఎం.డి.ఏ.ఆయూబ్, వశీం, డిటి ఎం.డి.హబీబ్, సిఇఓలు బి.బాల్‌రెడ్డి, అంజిరెడ్డి, డిండి పిఏసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్‌రావు, డిండి ఆర్ఐ గోపరాజు పాల్గొన్నారు.



# మానవ సేవే మాధవ సేవా పంతం

*ఆలేరుటౌన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:*



మానవ సేవే మాధవసేవ అని ఆర్‌టీపీ మెంబర్ స్పందన పౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ చైర్మన్ పంతం కృష్ణ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్దులు చలికి ఇబనంది పడుతున్నారని మా ఫౌండేషన్ ద్వారా దుప్పట్లు పంపిణీ చేయడం జరుగుతుందని వృద్దులకు , యాచాకులకు అవసరమున్న చోట్లా దుప్పట్లు పంపిణీ చేస్తామని తెలిపారు. గతంలో కరోనా సమయంలో మా సంస్థ ఆధ్వర్యంలో చాలా కార్యక్రమంలు చేపట్టామని తెలిపారు.

# మౌలిక సదాపాయాల కల్పనే ధ్యేయం

## ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

*దేవరకొండ, డిసెంబర్ 31, ప్రభాతవార్త:*



ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పేర్కొన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలోని 9వ వార్డులో రూ. 15 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవరకొండలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహా, వైస్ చైర్మన్ రహత్ అలీ, స్థానిక కౌన్సిలర్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హనుమంతు, వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాలమిత్ర జిల్లా సహాయ కార్యదర్శిగా నూక మల్లేష్ యాదవ్

## చంద్రన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

*దేవరకొండ, డిసెంబర్ 31, ప్రబాతవార్త:*



నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ కార్మిక విభాగం అనుబందం నూతనంగా గోపాలమిత్ర సంఘం కార్యవర్గం జిల్లా కమిటీని గురువారం ఎన్నుకోవడం జరిగింది. నూతన జిల్లా సహాయ కార్యదర్శిగా దేవరకొండకు చెందిన నూక మల్లేష్ యాదవ్ ఎన్నికయ్యారు. అనంతరం వ్యవస్థాపక అద్యక్షుల హనుమంతు వెంకటేష్‌గౌడ్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి మల్లేష్‌యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంఓల చంద్రన్న ఫౌండేషన్ సభ్యుడు లోకసాని తిరుపతయ్యు, హనుమంతు శ్రీనివాస్‌గౌడ్, బోయపల్లి రాములుగౌడ్, గోపి, హరిదాస్, సాయి చంద్ర గౌస్ అంకురి వెంకటయ, సుక్క శ్రీను, వెంకన్న, శివ, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.